నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం | 22 సెప్టెంబర్ 2024 | పేజీలు 8


## దర్గాలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేటలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన హాజరత్ సయ్యద్ ఖాజా నాయబ్ రసూల్ వారి దర్గాలో రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ సీఈవో ఆదేశాల మేరకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని శనివారం దర్గా ఈఓ షేక్ మొహమ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా పరిసర ప్రాంతాలను సిబ్బంది పరిశుభ్రం చేసి బ్లీచింగ్ చల్లారు. పరిసర ప్రాంతాల్లో అక్కడక్కడ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఈవో దర్గా భక్తులకు పలు సూచనలు చేశారు. దర్గాకు వచ్చే భక్తులు తమ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్త చెదారం, ప్లాస్టిక్ గ్లాసులు, పేపర్ ప్లేట్లు, కవర్లు దర్గాలో ఏర్పాటు చేసిన డస్ట్ బిన్‌లలో మాత్రమే వేయాలన్నారు. దర్గా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి దర్గా పవిత్రతను కాపాడాలన్నారు. కార్యక్రమంలో దర్గా ఏఈవో షేక్ షరీఫ్, అకౌంటెంట్ ఖాజాహుస్సేన్, దర్గా ఉద్యోగుల అధ్యక్షుడు సిహెచ్ చిన్నయ్య పాల్గొన్నారు.

## కాకానిది.. రామకోటిలా రూ.100 కోట్ల జపం

- ప్రజల సొత్తును దోచుకుని అడ్డంగా బలిసి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్న వారికి త్వరలోనే గుణపాఠం
- కూటమిని ఆశీర్వదించిన ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- దీపావళి నుంచి ఉచిత గ్యాస్ పథకం అమలులోకి రాబోతోంది
- కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 100 రోజుల పూర్తయిన సందర్భంగా వడ్లపూడిలో 'ఇది మన మంచి ప్రభుత్వం'లో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
- ఎమ్మెల్యేకు ఆత్మీయ స్వాగతం పలికిన వడ్లపూడి గ్రామస్తులు

**నా ఇమేజ్‌ను సడెన్‌గా రూ.వెయ్యి నుంచి రూ.వంద కోట్లకు తగ్గించాడు**



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చిన తొలిరోజు నుంచే కాకాని గోవర్ధన్ రెడ్డి రూ.100 కోట్ల రాగంతో రామకోటిలా జపం అందుకున్నాడని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి పేర్కొన్నారు. శనివారం మనుబోలు మండలం వడ్లపూడిలో 'ఇది మన మంచి ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాకాని గోవర్ధనరెడ్డి గతంలో సోమిరెడ్డి కుటుంబా నికి వెయ్యి కోట్ల ఆస్తులని నకిలీ డాక్యుమెంట్లు సృష్టించాడని, ఇప్పుడు సడెన్‌గా నా ఇమేజ్‌ను రూ.100 కోట్లకు తగ్గించేశాడన్నారు. ఇసుక దోపిడీని చూపించమని.. మొన్న అందరం సూరాయపాళెం వెళ్లామని, నిత్యం రూ.100 కోట్ల జపం చేస్తున్న తోడేరు రెడ్డి మాత్రం అక్కడకు రాలేదన్నారు. ఒక్క ట్రాక్టర్ ఇసుక తోలకుండానే రూ.100 కోట్ల దోపిడీ అని చెప్పడానికి ఆయనకు సిగ్గు, శరం లేకుండాపోయాయన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో -మిగతా 2లో

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తులు అరెస్ట్

**వివరాలు వెల్లడించిన డీఎస్పీ శ్రీధర్**



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు కావలి డీఎస్పీ శ్రీధర్ తెలిపారు. శనివారం డీఎస్పీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన వివరాలు తెలిపారు. ఇటీవల బుడంగుంటలోని జగనన్న కాలనీలో కావలి రూరల్ పోలీసులు తనిఖీలు చేపట్టగా, 4 కిలోల గంజాయి ప్యాకెట్లు దొరికాయన్నారు. కావలి రూరల్ సీఐ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్ఐ తిరుమలరెడ్డి సిబ్బంది విచారణ చేపట్టగా, బుడంగుంట గ్రామానికి చెందిన గోసల గోపికృష్ణ, తండ్రి మాధవరెడ్డి, అల్లడి మణ, తండ్రి రమణయ్య, ముసునూరుకు చెందిన సుధర్తి అన్వేష్, తండ్రి మాలకొండయ్య.. ఈ ముగ్గురు వ్యక్తులు విశాఖపట్నం జిల్లా పాడేరు ఏజెన్సీ ప్రాంతం నుంచి కావలికి గంజాయి తీసుకువచ్చి చిన్న, చిన్న ప్యాకెట్లుగా చేసి అమ్ముతున్నట్లు తెలిపారు. వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తూ ఆకతాయిగా ఈ ముగ్గురు వ్యక్తులు తిరుగుతున్నట్లు చెప్పారు. వీరు బెంగుళూరుకు వెళ్లేందుకు బుడంగుంట జంక్షన్‌లో సిద్ధంగా ఉండగా, పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. కావలి సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడైనా గంజాయి, మత్తు పదార్థాలు అమ్ముతున్నట్లు, విక్రయిస్తున్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. కేసును విచారించిన కావలి రూరల్ సీఐ రాజేశ్వరరావు, ఎస్ఐ తిరుమలరెడ్డి, కానిస్టేబుల్ రాజయ్య, రాజేష్, ప్రసాద్, అయోధ్య కుమారులను డీఎస్పీ అభినందించారు.

### కాళ్లు చేతులు కట్టేసి..
## ఉరేసి చంపేశారు

- కన్న కూతుర్ని కిరాతంగా చంపిన తల్లిదండ్రులు
- సహకరించిన సోదరి, సోదరుడు
- విలేకరుల సమావేశంలో సీఐ సురేంద్రబాబు




కొడవలూరు మండలం పద్మనాభ సత్రం పంచాయతీ పరిధిలోని పల్లెపాలెం గ్రామంలో ఆలస్యంగా వెలుగు చూసిన పరువు హత్య కేసులో అనేక సంచలన విషయాలు బయటపడ్డాయి. వివరాలు 02లో

## రాష్ట్ర ప్రయోజనాలే చంద్రబాబు లక్ష్యం

- సంకీర్ణ ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ సమర్ధ పాలన
- పార్లమెంట్ పరిధిలో జాబ్‌మేళా నిర్వహిస్తాం
- ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను సద్వినియోగం చేసుకోండి
- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి




2లో

## విపత్తు నిర్వహణ విధుల్లో.. కార్మికుల సేవలు ప్రశంసనీయం

**కమిషనర్ సూర్యతేజ**




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** విజయవాడ వరద ముంపు విపత్తు సహాయక చర్యల్లో పాల్గొని, దాదాపు పది రోజులకు పైగా పారిశుద్ధ్య నిర్వహణను ప్రణాళికాబద్ధంగా చేపట్టిన నెల్లూరు నగరపాలక సంస్థ పారిశుద్ధ్య విభాగం కార్మికుల సేవలు అత్యంత ప్రశంసనీయమని కమిషనర్ సూర్యతేజ కొనియాడారు. విజయవాడ విపత్తు విధుల్లో పాల్గొన్న 325 మంది కార్మికుల సేవల గౌరవార్థం కార్పొరేషన్ కమాండ్ -మిగతా 2లో


18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజా సమస్యల పరిష్కారం పరమావధిగా, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, దినదిన ప్రవర్ధమానంగా 18వ వసంతంలోకి దూసుకెళ్ళుతున్న ప్రజల మానస పుత్రిక
నేటి దిన పత్రిక సూర్య
యాజమాన్యానికి,
పాత్రికేయులకు
మరియు సిబ్బందికి
నా హృదయపూర్వక
శుభాకాంక్షలు




నక్కా దినేష్ యాదవ్
బి.సి.వై అధ్యక్షులు - శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

# రాష్ట్ర ప్రయోజనాలే చంద్రబాబు లక్ష్యం

- సంకీర్ణ ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ సమర్ధ పాలన
- చంద్రబాబు నాయకత్వంలో పని చేయడం సంతోషంగా ఉంది
- పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జాబ్ మేళా నిర్వహిస్తాం
- ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను సద్వినియోగం చేసుకోండి
- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





**విడవలూరు, మేజర్‌న్యూస్ :** అభివృద్దే లక్ష్యంగా అలసట లేకుండా శ్రమిస్తున్న చంద్రబాబు ఈ రాష్టానికి ముఖ్యమంత్రి కావడం ఆంధ్రప్రదేశ్ ప్రజల అదృష్టమని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. విడవలూరు మండలం రామతీర్థం గ్రామంలో శనివారం నిర్వహించిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇరువురికి స్థానిక తెలుగుదేశం నాయకులు ఘన స్వాగతం పలికారు. మేళ తాళాలతో స్థానిక రామలింగేశ్వర ఆలయానికి చేరుకున్న వేమిరెడ్డి దంపతులకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. రామలింగేశ్వరుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికు ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందచేశారు. రామతీర్థం గ్రామంలో ఇంటింటికెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామతీర్థం గ్రామం మత్స్యకార గ్రామం కావడంతో మత్స్యకారుల ప్రయోజనం చేకూర్చే విధంగా 217 జీఓ రద్దు చేయటం జరిగిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వంద రోజుల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రతి ఇంటికి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్ అంటించారు. చంద్రబాబు నేతృత్వంలో ప్రజావసరాలను గుర్తించి పాలన చేసే ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని ప్రశంసల వర్షం కురిపించారు. సంకీర్ణ ధర్మాన్ని పాటిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సంపూర్ణ సహకారమందిస్తున్న బీజేపీ, జనసేన పార్టీల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వృద్ధులకు 3 నుంచి 4 వేలు దివ్యాంగులకు ఏకంగా 6 వేల వరకు పెన్షన్ పెంచి పేదల పక్షపాతి అని చాటుకున్నారన్నారు. ప్రజలకు చేతనైనంత సేవ చేసేందుకే తాను ఎంపీ, తన భార్య ఎమ్మెల్యే అయ్యామని పేదల కోసం తమ ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించి 930 మంది కోవూరు ప్రాంత నిరుద్యోగ యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. త్వరలో నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయిలో జాబ్ మేళా నిర్వహిస్తామన్నారు. 74 ఏళ్ళ వయసులో చంద్రబాబు నాయుడు అలుపు సొలుపూ లేకుండా పని చేయడం చూస్తుంటే ఆయన మనిషా మిషనా అన్న సందేహమొస్తుందన్నారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధిచి కేంద్ర మంత్రులను కలిసే పనిపై ఢిల్లీ పర్యటనకు వచ్చినపుడు సమయానికి భోజనం కూడా చేయకుండా తిరిగే ముఖ్యమంత్రి ఎవరైనా వున్నారంటే అది ఒక్క చంద్రబాబు నాయుడే నన్నారు. సమస్యలొస్తే పారిపోకుండా ఎదురొడ్డి పోరాడే చంద్రబాబును విజయవాడ వరదల సందర్భంగా చూశానని, సమర్ధులైన చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పని చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.

అనంతరం కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. ఖాళీ ఖజానాతో అధికారం చేపట్టిన చంద్రబాబు నాయుడు వృద్దులకు 7 వేలు పెన్షన్ ఇచ్చి సంక్షేమంతో పాలన ప్రారంభించారన్నారు. గృహ నిర్మాణానికి రూ.4 లక్షల వరకు ఆర్థిక సహాయం పెంచడంతో పాటు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు స్థలం ఇచ్చేలా నిర్ణయం తీసుకొని పేద ప్రజల పక్షపాత ప్రభుత్వమని చాటి చెప్పారన్నారు. అక్క చెల్లెమ్మలు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించే దిశగా ఇప్పటికే 1489 కొత్త బస్సుల కొనుగోలు చేయడం జరిగిందని త్వరలోనే ఈ కార్యక్రమం ప్రారంభించబోతున్నామన్నారు. దీపావళి నాటికి ఉచిత సిలెండర్లు అందచేస్తామన్నారు. ఇసుక దోపిడీని అరికట్టి ఉచితంగా ఇసుక అందించేందుకు పారదర్శకతకై ఆన్ లైన్ బుకింగ్ విధానం ప్రవేశపెట్టారన్నారు. గతంలో పట్టించుకోని రహదారుల మరమ్మత్తులకై రూ.290 కోట్లు, వరదలతో దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణకు రూ.186 కోట్లు విడుదల రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నారన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ద్వారా కోవూరు నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను సద్వినియోగం చేసుకోండి కోవాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. ప్రాణాంతక క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే చికిత్స ద్వారా నయం చేయవచ్చన్నారు. స్క్రీనింగ్ సందర్భంగా ఎవరికైన క్యాన్సర్ ఉన్నట్టు నిర్ధారణ అయితే తిరుపతి స్విమ్స్‌లో ఆరోగ్యశ్రీ, టీటీడి ప్రాణదాన పథకం ద్వారా ఉచిత వైద్య సహాయం పొందవచ్చన్నారు. వందరోజుల్లో 100కు పైగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన చంద్రబాబు నాయుడు గారికి ప్రజలు అండగా నిలువాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు చెముకుల శ్రీనివాసులు, మండల ఇంచార్జ్ అడపాల శ్రీధర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఆవుల వాసు, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి చెముకుల కృష్ణ చైతన్య, రామతీర్థం సర్పంచ్ సుప్రజ, స్థానిక నాయకులు గోపి, శ్రీరాములు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విపత్తు నిర్వహణ విధుల్లో కార్మికుల సేవలు ప్రశంసనీయం

(మొదటి పేజీ తరువాయి)

కంట్రోల్ సెంటర్ విభాగంలో శనివారం నూతన వస్త్రాలు, కుట్టుకూలి మొత్తం ప్రోత్సాహకాన్ని కమిషనర్ అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విజయవాడలోని 61వ డివిజను ప్రాంతంలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక అధికారిగా తనకు బాధ్యతలు ఇచ్చారని, విధులను పూర్తి స్థాయిలో నిర్వహించేందుకు నెల్లూరు నగరపాలక సంస్థ పారిశుద్ధ్య విభాగం కార్మికులు ఎంతగానో సహకరించారని తెలిపారు. విపత్తు నిర్వహణలో అత్యంత కఠినమైన వాతావరణాన్ని తట్టుకుని, ప్రతికూల పరిస్థితుల్లో అహర్నిశలు శ్రమించిన కార్మికులందరికీ తన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు కమిషనర్ ప్రకటించారు. విపత్తు నిర్వహణ విధుల్లో కార్మికులందరినీ పర్యవేక్షిస్తూ పరిస్థితులు పూర్వస్థితికి వచ్చేంత వరకు యుద్ధ ప్రాతిపదికన కృషి చేసిన సిబ్బంది సేవలు అత్యంత గర్వనీయమని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, మేనేజర్ ఇనాయతుల్లా, సూపరింటెండెంట్ సులోచన, సిబ్బంది పాల్గొన్నారు.

## కాళ్లు చేతులు కట్టేసి.గొంతుకు ఉరేసి చంపేశారు

**విడవలూరు, మేజర్‌న్యూస్ :** కొడవలూరు మండలం పద్మనాభ సత్రం పంచాయతీ పరిధిలోని పల్లెపాలెం గ్రామంలో ఆలస్యంగా వెలుగు చూసిన పరువు హత్య కేసులో అనేక సంచలన విషయాలు బయటపడ్డాయి. ఈ మేరకు ఆ కేసులో నిందితులుగా ఉన్న తండ్రి తిరుమూరు వెంకటరమణయ్య, తల్లి తిరుమూరు దేవసేనమ్మను శనివారం కోర్టుకు హాజరు పరిచినట్లు సీఐ సురేంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పల్లెపాలెం గ్రామానికి చెందిన తిరుమూరు వెంకటరమణయ్య, దేవసేనమ్మ దంపతులకు రెండవ కుమార్తెగా ఉన్న శ్రావణి గత నెల 24వ తేదీకు హత్యకు గురైందన్నారు. శ్రావణికి గతంలోని వివాహం జరగక ఆమె తన భర్త నుంచి విడాకులు తీసుకొని తల్లిదండ్రుల వద్ద ఉంటుందని తెలిపారు. ఈ క్రమంలో అల్లూరు మండలం నార్త్ ఆములూరుకు చెందిన ఒక ముస్లిం యువకుడితో శ్రావణికి ప్రేమ ఏర్పడగా వారి ఇరువురు ఇంట్లో నుంచి వెళ్లి వివాహం చేసుకున్నారని తెలిపారు. దీనిని జీర్ణించుకోలేని శ్రావణి తల్లిదండ్రులు తమ కుమార్తెను ఆ ముస్లిం యువకుడి నుంచి తీసుకు వచ్చేసి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. దీనికి ఒప్పుకొని శ్రావణి తిరిగి ఆ ముస్లిం వద్దకు వెళ్లాలని నిశ్చయించుకుంది. దీనిని జీర్ణించుకోలేని తల్లిదండ్రులు ఎలాగైనా సరే తమ కుమార్తెను హత్య చేసి తమ పరువును కాపాడుకోవాలని ప్రణాళిక సిద్ధం చేశారు. తొలుత శ్రావణికి పురుగుల మందు ఇచ్చేందుకు ప్రయత్నించగా శ్రావణి సహకరించకపోవడంతో అనంతరం శ్రావణి కాళ్లు చేతులు కట్టేసి మెడకు చీరతో ఉరిబిగించి హత్య చేసినట్లు తెలిపారు. శ్రావణి మృతదేహాన్ని తమ ఇంటికి సమీపంలో ఉన్న గడ్డివాము వద్ద ఖాళీ స్థలంలో పూడ్చివేసినట్లు తెలిపారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న తండ్రి వెంకటరమణయ్య తల్లి దేవసేనమును అరెస్టు చేశామని, సోదరి భువనేశ్వరి, సోదరుడు మురళితో పాటు ఇందుకు సహకరించిన చెంచయ్య కూడా అదుపులోకి తీసుకుంటామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ కోటిరెడ్డి పాల్గొన్నారు.

## కాకానిది.. రామకోటిలా రూ.100 కోట్ల జపం

(మొదటి పేజీ తరువాయి)

వర్ధపూడి చుట్టూ రూ.కోటి విలువైన గ్రావెల్ ఎత్తేశాడని, ఇక సర్వేపల్లి రిజర్వాయర్, కనుపూరు చెరువు, కసుమూరు తిప్ప, చిట్టేపల్లి తిప్ప, ఈదగాలి, రామదాసుకండ్రిగ.. చెప్పుకుంటూ పోతే, కాకాని దోపిడీకి అంతే లేదన్నారు. నెల్లూరు సిటీ చుట్టుపక్కలున్న లేఅవుట్లన్నింటికి కాకాణి గోవర్ధన్ రెడ్డే గ్రావెల్ సరఫరా చేశాడన్నారు. ఒక్క గ్రావెల్ లోనే వందల కోట్లు దోచేశారు. ప్యాలెస్‌లో కూర్చుని నోరు పారేసుకుంటున్నాడు. ప్రతిపక్షంలో ఉన్నోళ్లు గౌరవప్రదమైన వ్యక్తులు ఉండి ఉంటే రాజకీయం హుందాగా సాగేది.. కానీ మన దురదృష్టం కాకాణి దొరికాడన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీల ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి, ప్రజలకు మంచి రోజులొచ్చాయన్నారు. చంద్రబాబు సీఎం పదవి చేపట్టిన వెంటనే ఎప్పటిలాగే టీచర్ ఉద్యోగాల భర్తీపై దృష్టి పెట్టారన్నారు. మెగా డీఎస్సీ ద్వారా ఒకేసారి 16,437 పోస్టులు భర్తీ చేయబోతున్నారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేయడంతో పాటు పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లను పునఃప్రారంభించారన్నారు. విజయవాడ లో ఇటీవల వరదలు సంభవిస్తే.. సీఎం చంద్రబాబు 10 రోజులపాటు ప్రజల మధ్యే ఉన్నారన్నారు. జేసీబీ లు, పడవల్లో తిరుగుతూ కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలిచారన్నారు. దేశంలోనే అత్యంత ధనవంతులైన రాజకీయ కుటుంబాలు మూడు ఉన్నాయని, రూ.3.5 లక్షల కోట్ల ఆస్తులతో రెండో స్థానంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి విరాళంగా రూ.కోటి మాత్రమే ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు మన నియోజకవర్గంలోని పారిశ్రామిక వేత్తలు రూ.2.97 కోట్లు విరాళంగా ఇచ్చారని గర్వంగా చెబుతున్నానన్నారు. తిరుమల లడ్డూ విషయంలో ఆయన గ్రెన్‌మీట్ చూస్తే.. జగన్మోహన్ రెడ్డి అసలు సీఎం ఎలా అయ్యారో అర్థం కాని పరిస్థితి అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నవంబర్ 9న సోమిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా ఏర్పాటుకు కూడా తనవంతు ప్రయత్నం చేస్తున్నామన్నారు. రైతుల చిరకాల కోరిక అయిన దేగపూడి – బండేపల్లి కాలువను సాకారం చేసేందుకు గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలోనే నిధులు తెచ్చి పనులు ప్రారంభించామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆ కాలువ పనులను కమీషన్ల కోసం అడ్డుకోవడంతో నిర్వహించబోతున్నా మని, ఇటీవలే యాచవరం వద్ద రూ.40 లక్షలు, కట్టువపల్లి వద్ద రూ.70 లక్షలతో బ్రిడ్జీలు నిర్మించే పనులు ప్రారంభించామన్నారు. పొదలకూరు, వెంకటాచలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాలతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రూ.2.50 కోట్లతో సకల సౌకర్యలు కల్పించేందుకు సీఎస్ఆర్ నిధులు ఖర్చు పెట్టబోతున్నామన్నారు. ఈ ప్రాంత ప్రజలకు సౌకర్య వంతంగా పొదలకూరు నుంచి తిరుపతికి ఆర్టీసీ బస్సును పునరుద్ధరించామని, రూ.5 కోట్ల నిధులతో వెంకటాచలం మండలం కాకుటూరు వద్ద అత్యంత సుందరంగా నగర వనాన్ని తీర్చిదిద్దుతున్నామన్నారు. అదే ప్రాంతంలో మెగా టూరిజం పార్కు




ఏర్పాటుతో పాటు కరెంటు బిల్లులు చెల్లించ కుండా కందలేరు ఎడమకాలువ ఎత్తిపోతల పథకాన్ని మూలనపెట్టిన వ్యక్తి కాకాని అన్నారు. వర్ధపూడి ప్రజలు టీడీపీ అనుకూలంగా ఉన్నారని కక్షకట్టి గ్రామంలో సచివాలయం లేకుండా చేశాడన్నారు. గ్రామంలో రోడ్ల నిర్మాణానికి రూ.50 లక్షలు మినరల్ ఫండ్ కేటాయించేలా చర్యలు తీసుకోవాలని, ఇప్పుడే అధికారులకు సూచించాన్నారు. వర్ధపూడిలో సచివాలయం ఏర్పాటులో ఉన్నతాధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటానన్నారు. రైతులు, సామాన్యులకు ఉపయోగపడే పనులను అడ్డుకునే ఇలాంటి రాజకీయ నాయకులను చరిత్రలో చూడలేదన్నారు.

# ఖాదర్పూర్‌లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** టీడీపీ వంద రోజులు పూర్తయిన సందర్భంగా దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచనల మేరకు శనివారం మర్రిపాడు మండలం ఖాదర్పూర్ ఎస్సీ కాలనీలో టిడిపి నాయకులు హరి, మురళి, ప్రసాదు హరికృష్ణ సచివాలయం సిబ్బంది పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో పెద్ద యెత్తున ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను వివరించిన కరపత్రాలు టిడిపి నాయకులు చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్విరామ కృషితో 3వేల రూపాయల పెన్షన్‌ను 4వేల రూపాయలు చేసి ఘనత చంద్రబాబు దక్కుతుందని అదేవిధంగా ఒకటో తేదీ ఇంటింటికి వచ్చి పెన్షన్‌ను అందిస్తూ.. అంతేకాకుండా గత ప్రభుత్వం పేదోళ్లు కడుపు నిండా అన్నం తినే అన్న క్యాంటీన్లు మూసేయడం సబాబు కాదని తెలియజేశారు. అదేవిధంగా టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత పేదోళ్ల ఆకలిని తీర్చే అన్నా క్యాంటీన్ను తిరిగి ప్రారంభించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు అని తెలిపారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహార ప్రయోజనాలు తెలుసుకోవాలి : సీడీపీఓ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పౌష్టికాహార ప్రయోజనాలను ప్రతి గర్భిణీ, ప్రతి బాలింత, ఇతర మహిళలు కూడా తెలుసుకోవాలని ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత కోరారు. శనివారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పేరారెడ్డిపల్లి మెయిన్ అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.కేశవనారాయణమ్మ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక అవగాహనా కార్యక్రమం నిర్వహించగా అతిధిగా పాల్గొన్న కార్యక్రమాల పర్యవేక్షకురాలు ,సిడిపివో సునీలత ప్రసంగించారు. పౌష్టికాహార ప్రదర్శనను ఆమె పరిశీలించి వాటిని గురించి మహిళలకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి తల్లీ,బిడ్డా ఆరోగ్యవంతంగా ఉండాలన్న లక్ష్యంగా ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తుందన్నారు. దాంతోపాటు తమకు అందుబాటులో స్వల్పవ్యయంతోనే లభించే పోషకవిలువల ఆహారపదార్థాలను కూడా వినియోగించుకోవాలని ఆమె సూచించారు. పౌష్టికాహారం వలన కలిగెడి ప్రయోజనాలను వివరించేలా ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్ట్‌డైరెక్టర్ బి.హేనాసుజన్ ఆదేశాలతో ముమ్మరంగా గ్రామగ్రామాన, వాడవాడలా అవగాహనా సదస్సులు, ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. గర్భిణీలు, బాలింతలు తప్పకుండా పౌష్టికాహారం పట్ల అవగాహన పెంపొందించుకోవాలని, సూచనలను పాటించాలని, ఆరోగ్యవంతంగా ఉండాలని ఆమె కోరారు. అందుబాటులో లభించే పోషకవిలువల ఆకుకూరలు, కూరగాయలు, పప్పుదినుసులు,అపరాలు తదితరాలను ఆమె వివరించారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఎన్.కేశవ నారాయణమ్మ ప్రసంగించగా సూపర్‌వైజర్లు జి.కస్తూరి, పి.విజయలక్ష్మి, ఏఎన్ఎం రాజేశ్వరి, ప్రధానోపాధ్యాయిని సుధారాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు శ్రీదేవి, లోఇ్మనారాయణమ్మ, వాణిశ్రీ, పరమేశ్వరి, పలువురు గర్భిణీలు, బాలింతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఇచ్చినమాట నిలబెట్టుకుంటున్న సీఎం చంద్రబాబు

**▶ 100రోజుల పాలన సంతోషకరం : టీడీపీ నేత చంద్రారెడ్డి**



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన మాటలను నిలబెట్టుకుంటున్నారని ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆదేశాలమేరకు శనివారం పట్టణంలోని 9వవార్డు పరిధిలో ఇదిమంచిప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తుమ్మల ఇంటింటా పర్యటించారు. అధికారం చేపట్టిన స్వల్పవ్యవధి కేవలం 100రోజుల్లోనే సీఎం చంద్రబాబు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేశారని, ఇంకా అనేకానేక పథకాలకు అడుగులు వేస్తున్నారని, ప్రజలనమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నారని చంద్రారెడ్డి పేర్కొన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, తదితరులకు పెన్షన్‌ను 4వేలకు, 6వేలకు పెంచి క్రమం తప్పకుండా ప్రతినెలా 1వతేదీనాడే లబ్దిదారులకు తమ ఇళ్ళవద్దనే అందజేస్తున్నారని, మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ ఇచ్చారని, ల్యాండ్‌టైటిల్‌యాక్ట్ రద్దు చేశారని, అమరావతిరాజధాని పనులు, రాష్ట్రంలో ప్రాజెక్టులు, రహదారుల పనులు ప్రారంభమై జరుగుతున్నాయని, గృహనిర్మాణాలకు శ్రీకారం చుట్టారని, ఇతర హామీల అమలుకు అడుగులు వేస్తున్నారని, త్వరలోనే కార్యరూపం దాల్చుతాయని చంద్రారెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల అమలువివరాలు తెలిపే కరపత్రాలను ఆయన ఇంటింటా ప్రజలకు పంపిణీ చేశారు. ఆత్మకూరు నియోజకవర్గంలో అభివృద్ధిప్రధాతగా పేరుగాంచిన ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయని, ఇంకా సాగనున్నాయని చంద్రారెడ్డి వివరించారు. ఈకార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మకూరు ఎస్ఐగా సాయిప్రసాద్ బాధ్యతల స్వీకరణ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఎస్ఐ3గా నియమితులైన ఎస్.సాయిప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో సాయిప్రసాద్ ఇక్కడే ఎస్ఐగా పనిచేస్తుండగా ఎన్నికల సందర్భంగా గుంటూరు జిల్లాకు బదిలీ అయ్యారు. తాజాగా ఆత్మకూరు ఎస్ఐగా నియమితులుకావడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటికే ఎస్ఐ1గా షేక్ జిలానీ, ఎస్ఐ2గా కాసా శ్రీనివాసులురెడ్డిలు నియమితులై బాధ్యతలు స్వీకరించగా తాజాగా సాయిప్రసాద్ కూడా ఎస్ఐ3గా నియమితులయ్యారు. సాయిప్రసాద్ స్థానిక ఎస్ఐ జిలానీని కలిసి అభినందించగా ఆయన కూడా అభినందించారు. సాయిప్రసాద్‌ను స్తానిక పోలీస్ సిబ్బంది, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు అభినందించి స్వాగతించారు.

# వర్ధంతి సందర్భంగా అన్నదానం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం విశ్వనాధరావు పేట పంచాయతీకు చెందిన వై.వెంకయ్య 15వ వర్ధంతి సందర్భంగా వెంకయ్య కుమార్తె తులసి వారి అల్లుడు బాబ్జి ముంగుమూరులోని ఆదరణ కేంద్రంలోని సభ్యులకు శనివారం భోజనాలు పండ్లు స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిఎంఆర్ యువసేన అధ్యక్షులు సమీవుల పాల్గొన్నారు. అనంతరం సమీఉల్లా మాట్లాడుతూ.. వెంకయ్య వర్ధంతి సందర్భంగా ఆదరణ కేంద్రంలోని సభ్యులకు భోజనం పండ్లు స్వీట్లు పంపిణీ చేయడం చాలా సంతోషం కలిగించిందని అన్నారు. వెంకయ్య కుటుంబ సభ్యులు మరెన్నో మంచి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

# మొక్కలు నాటిన ఎన్‌సీసీ కేడెట్స్



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో శనివారం వెంగళరావు నగర్‌లోని శ్రీ పొట్టిశ్రీరాములు పురపాలక ఉన్నత పాఠశాలలోని 10(ఏ) నావెల్ యూనిట్ ఎన్‌సీసీ కాడేట్స్ పాఠశాల ప్రాంగణంలో శనివారం ఇరవై మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ అధికారి తిప్పిరెడ్డి కొండారెడ్డి మాట్లాడుతూ.. 10(ఏ) నావెల్ యూనిట్ నెల్లూరు కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గోదం గవే ఆదేశాలు మేరకు వార్షిక సంయోజనలో భాగంగా మొక్కల్ని నాటారని తెలిపారు. మానవాళి భూమి మీద జీవనం కొనసాగించాలి అంటే చెట్లు ఎంతో ముఖ్యమని, కావున అందరం కలసి మొక్కల్ని పెంచాలని, మొక్కలు నాటడం తోటి మన పని పూర్తి కాదు అని వాటిని సంరక్షించి పెరిగి పెద్దఅయ్యే వరకు బాధ్యతను కూడా తీసుకోవాలని చెప్పారు. ప్రధానోపాధ్యాయులు హయ్యూల్ హయ్యూమ్ మాట్లాడుతూ.. ఓజోన్ పొర ఉండాలి అంటే చెట్లు ప్రధానమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవశాస్త్ర అధ్యాపకులు అంజాద్ అలీ, ఎన్‌సీసీ కాడెట్స్, తదితరులు పాల్గొన్నారు.

# వర్ధంతి సందర్భంగా అన్నదానం కార్యక్రమం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం స్థానిక వైకుంటపురం తెలుగుదేశం పార్టీ వార్డ్ ఇంచార్జ్ మంచాల ప్రసాదు వారి తండ్రి మంచాల వెంకటేశ్వర నాయుడు చనిపోయి నాలుగు సంవ త్సరాలు అయిన సందర్భంగా ఆయన జ్ఞాపకార్ధంగా శనివారం కావలి అన్న క్యాంటీన్లో పేదలకు ఉచితంగా ఆహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మర్రిపాడులో పౌష్టికాహార మాసోత్సవాలు

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడు బీసీ కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మావతి పాల్గొని మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. గర్భిణీలు బాలింతలు చిరుధాన్యాలు, ఆకుకూరలు తీసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు ప్రతినెల వైద్య సేవలకు వెళ్లి చికిత్సలు చేసుకోవడం శ్రేయస్కరం అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాధ, అంగన్వాడి వర్కర్స్ చంద్రకళ శాంతి కుమారి హెల్పర్లు లక్ష్మీదేవి బాలింతలు గర్భిణీలు పాల్గొన్నారు.

# జగన్ అవినీతి పాలనకు వంద రోజుల్లో చరమగీతం పలికిన చంద్రన్న : ఎమ్మెల్యే

**సీతారాంపురం, మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల కాలంలో చేసిన అవినీతి మురికి పాలనకు ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 100 రోజుల్లో చరమగీతం పలికారని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. శనివారం నాడు మండల పరిధిలోని మారంరెడ్డిపల్లి, పబ్బులేటిపల్లి, సీతారామపురం గ్రామాలలో, ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. మారం రెడ్డి పల్లి గ్రామంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం సంక్షోభంలోనూ సంక్షేమంలోనూ వంద రోజుల్లో అభివృద్ధికి రెక్కలు సదస్సు లో మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాలు రాష్ట్రంలో కాలకేయ పాలన రాజ్యం ఏలిందని, రాష్ట్ర ప్రజలు ఎన్నో సమస్యలతో అల్లాడారని, ఆ చేదు జ్ఞాపకాల నుంచి ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 100 రోజుల్లో రాష్ట్ర ప్రజలకు పండుగ వాతావరణం తీసుకు రాగలరని తెలిపారు. అధికారం చేపట్టిన మొదటి రోజే అవ్వ తాతలకు రూ.4వేల పెన్షన్ చేసి రాష్ట్ర ప్రజల రుణం తీర్చుకున్నారని తెలిపారు. కష్టకాలంలో గోదావరి, కృష్ణమ్మ, రెండు నదులు ఉప్పొంగి విజయవాడను అతలాకుతలం చేస్తే, ప్రజా కాపరుడి లా అక్కడే ఉండి, 15 రోజులు రాష్ట్రంలోని ఎమ్మెల్యేలను, మంత్రులను, అధికారులను ,విజయవాడ లో కష్టాల్లో ఉన్న ప్రజలను కన్నీళ్లు తుడుచ గలిగారని తెలిపారు. తాను ఆయన పడిన కష్టాన్ని ప్రత్యక్షంగా చూశానని తెలిపారు. ఇలాంటి ముఖ్యమంత్రి కింద ఒక్కరోజు ఎమ్మెల్యేగా ఉన్న తన జన్మ ధన్యం అవుతుందని తనకు అప్పుడు అనిపించింది అని తెలిపారు. వరదలను సైతం అడ్డుపెట్టుకొని వైఎస్ జగన్మోహన్ రెడ్డి అసత్యాల వల్లిస్తూ రాక్షస ఆనందం పొందారని తెలిపారు. త్వరలోనే ఇచ్చిన మాట ప్రకారం మిగతా 5 గ్యారెంటీ లను ఒక్కొక్కటిగా



ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ఏ ఒక్కటి అమలకు నోచుకోకుండా ఉండదని తెలిపారు. అసెంబ్లీలో అడుగు పెట్టకుండా కష్టాల్లో ఉన్న ప్రజలకు కన్నీళ్లు తుడచ కుండా పక్క రాష్ట్రం బెంగళూరులో ఉన్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. మండలంలోని నాయకులు కార్యకర్తలు సమన్వయం చేసుకొని రాజకీయాలకు అతీతంగా మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకొని పోవాలని తెలిపారు. మండలంలోని 14 పంచాయతీల సమస్యలను ఆయా పంచాయతీల నాయకులు ఒక్కొక్కటిగా తన దృష్టికి తీసుకుని వస్తే వాటిని పరిష్కరిస్తానని, అవినీతి కులమతాలకు అతీతంగా రాజకీయాలకు హుందా తనంగా చేయాలని తెలిపారు. అవినీతి ఎవరు చేసినా అటువంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తానని తెలిపారు. సీతారామపురం మండలంలో ఆరు వరుసల జాతీయ రహదారి రెండు వరుసల జాతీయ రహదారి రెండు పూర్తి అయితే ఈ ప్రాంతం పారిశ్రామిక అభివృద్ధికి నోచు కుంటుందని, యువత ఉపాధి అవకాశాలు దక్కుతాయని, వలసలు పూర్తిస్థాయిలో తగ్గుతాయని తెలిపారు. తాను సైతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి మెట్ట ప్రాంతమైన సీతారామపురం అభివృద్ధి ఇక్కడ రెవెన్యూ భూమిని సైతం అధికంగా ఉన్నాయని, పారిశ్రామికంగా ఈ ప్రాంతంలో పెట్టుబడులకు అనుకూలంగా ఉంటాయని తెలిపానున్నారు. పారిశ్రామిక సదస్సులలో సైతం ఈ విషయాన్ని తెలియజేశానని త్వరలోనే ఆ బృందాల సైతం ఈ మండలానికి వస్తాయని, ప్రభుత్వ స్థలాల పరిశీలిస్తారని తెలిపారు. ఈ ప్రాంతం అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేసుకుని ఎవరు ముందుకు వచ్చిన వారికి నా పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. బెంగళూరు, మద్రాస్, హైదరాబాద్, పోన, గోవాలలో స్థిరపడిన వారికి పారిశ్రామిక రెడ్ కార్పొరేట్ వేయిస్తానని, ఈ విషయాన్ని కార్యకర్తలు నాయకులు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కప్పా ప్రభాకర్ రాజు, ఎడమ ప్రవీణ్ కుమార్, గౌరవ అధ్యక్షులు ముత్తంశెట్టి చెన్నకేశవులు వెంగల్ శెట్టి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్, మండల యువత అధ్యక్షులు భోగినేని కాశీ రావు గాంధీ, మాజీ జెడ్పీటిసి సభ్యురాలు కలివెల జ్యోతి, మాజీ మండల ఉపాధ్యక్షుడు సోమన్న పోయిన రాజశేఖర్, కుమార్, సీతారామపురం సర్పంచ్ కొడవటికంటి భాగ్య కుమారి, మారం రెడ్డి పల్లి సర్పంచ్ గాజులపల్లి భారతి, పొలం గారి పల్లి సర్పంచ్ ముత్తూరు వెంకటసుబ్బయ్య, పబ్బులేటిపల్లి సర్పంచ్ ఆదెయ్య, జిల్లా నాయకులు జాషువా, ఇజ్రాయిల్, సింగాల వెంకటేష్, చిన్నగంపల్లి మాజీ సర్పంచ్ మాలకొండయ్య, పిన్ని బోయిన రామయ్య, జొన్నలగడ్డ బ్రహ్మయ్య, బండి రవికుమార్ యాదవ్, దేవర వెంకటేశ్వర్లు, పిడతల తిరుపతయ్య, బుజ్జి, తురక వెంకటేశ్వర్లు, పెద్ద గౌస్, జయ రాములు, నాంచారం పల్లి రఘు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

- కొత్త వ్యక్తులు సంచరిస్తుంటే సమాచారం ఇవ్వండి
- దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలి : వేదాయపాలెం సీఐ



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని వేదాయపాలెం సీఐ కిషోర్ కుమార్ హెచ్చరించారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. దొంగలు పట్ల అప్రమత్తంగా ఉండడంతోపాటు మీ ప్రాంతాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తుంటే తక్షణం తనకు కానీ, పోలీస్ స్టేషన్ కానీ సమాచారం అందించాలన్నారు. తక్షణం వారిని అదుపులోకి తీసుకొని ఉంచారించడం జరుగుతుందన్నారు. సమస్యలపై నిర్భయంగా ఫిర్యాదు చేయవచ్చును అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని తెలిపారు. నేరాలు నియంత్రించే క్రమంలో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు నగర డిఎస్పి శ్రీనివాసులు రెడ్డి పర్యవేక్షణలో ఇప్పటికే చంద్రబాబునగర్, కొత్తూరు ప్రాంతాల్లో ఇంటింటి క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. అనుమానస్పదంగా ఉన్న వ్యక్తులను విచారించడంతోపాటు వాహనాల పత్రాలు లేని బైక్లను ఆటోలను స్వాధీనం చేసుకోమని అన్నారు. మిగతా ప్రాంతాల్లో కూడా కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బెట్టింగ్, పేకాట, వ్యభిచారం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. రోడ్లపై, ఓపెన్ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసు నమోదు చేస్తామని చెప్పారు. ప్రత్యేక బీట్లు ద్వారా ఇప్పటికే గస్తీలు నిర్వహిస్తున్నామన్నారు.

## వరద బాధితులకు దుప్పట్లు, టవళ్లు పంపిణీ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వలంటీర్ హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో వరద బాధితులకు శనివారం దుప్పట్లు, టవళ్లు పంపిణీ చేశారు. పాత రాజ రాజేశ్వరిపేటలో వలంటీర్ హెల్త్ అసోసియేషన్ శాశ్విత సభ్యుడు. ఫడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ పీవీ రమణయ్య సభ్యులతో కలిసి 250 కుటుంబాలకు దుప్పట్లు, టవళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మోహన్రావు, ఇస్మాయిల్, రుద్ర, శారద, విజయలక్ష్మి, మన్మోహన్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ హైస్కూల్లో ముగిసిన స్కూల్ గేమ్స్ ఎంపికలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని ఈదురు ఈశ్వరమ్మ జడ్పీ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఎంపికలు విజయ వంతంగా ముగింపు కావడం జరిగింది. శనివారం నాటికి ఈ ఎంపికలు పూర్తికాగా 8 క్రీడల్లో విద్యార్థులు పాల్గొనేందుకు ఎంపికలు చేశారు. ఈ విషయాన్ని స్కూల్ గేమ్స్ ఎంపిక మండల కోఆర్డినేటర్ టీవీ శేషయ్య తెలియజేశారు. ఈనెల వరుసుగా 23 నుంచి 25వ తేదీ వరకు సర్వేపల్లి నియోజకవర్గం స్థాయిలో పొదలకూరు కేంద్రంగా జడ్పీ హైస్కూల్ నందు క్రీడ పోటీల్లో ఎంపిక అయిన వారు పాల్గొంటారని ఆయన తెలిపారు. మండల విద్యాశాఖ ఉపాధ్యాయులు సంయుక్త సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేసామని తెలిపారు.

## తీరాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందాం



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** తీర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని స్థానిక వైసీపీ నాయకులు కోడూరు శ్రీనివాసులు, మేకల పోలయ్య అన్నారు. స్వచ్ఛ సాగర్ సురక్షిత సాగర్ కార్యక్రమంలో భాగంగా శనివారం మెరైన్ పోలీసు శాఖ, మత్స్య శాఖ ఆధ్వర్యంలో తీర ప్రాంతాన్ని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తీరప్రాంతానికి నిత్యం పర్యాటకల తాకిడి ఉంటుందని వారి ద్వారా తీర ప్రాంతంలో చెత్తాచెదారం వేయడం జరుగుతుందని ఇది సముద్ర జీవులకు ఆయన కలిగిస్తుందని, ఈ కారణంగా తీర ప్రాంతంలోని చెత్తను తొలగించే కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని ఇలా చేయడం వల్ల సముద్రంలోకి చెత్త వెళ్లకుండా ఉండటం జరుగుతుందని దీనివల్ల సముద్ర ప్రాణులకు హాని ఉండదని తెలిపారు. కార్యక్రమంలో మెరైన్ పోలీసులు, మత్స్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభ ఆధారంగా క్రీడా ఎంపికలు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడా ప్రాంగణమునందు నందు జరుగుతున్నటువంటి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా క్రీడా పోటీలలో భాగంగా (అండర్ 17, అండర్ 14) బాల బాలికల విభాగంలో కోకో వాలీబాల్ చెస్ పోటీలు ఉత్కంఠ భరితంగా సాగినవి. ఎంపిక కాబడిన క్రీడాకారులు సోమవారం నుంచి జరిగే ఉదయగిరి నియోజకవర్గ స్థాయి పోటీలలో వింజమూరు మండలం తరపున పాల్గొంటారు. ఎంపికలకు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ స్కూల్స్ పాల్గొనినవి. చక్కని ప్రతిభ కనబరిచి ఎంపిక కాబడిన క్రీడాకారులను వింజమూరు మండల ఎమ్మార్సీ కార్యాలయ సిబ్బంది అయినటువంటి ఎన్నం మౌనికరెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా ఎన్ ప్రభాకర్ రెడ్డి, వెలుగోటి కృష్ణయ్య, ఎం. తిరుపాలెడ్డి, ఆర్ అంజయ్య, రజినీ విలాసిని, సుమలత మాచర్ల వ్యవహరించెను. పై కార్యక్రమంకు పర్యవేక్షకులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెర్లదిన్నె మాల కొండయ్య పర్యవేక్షించెను.



## ఒక్క అడుగు స్వచ్ఛత వైపు



**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** నెహ్రూ యువ కేంద్ర, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం డివిఎన్ఆర్ ఉన్నత పాఠశాల నందు స్వచ్ఛ సేవలో భాగంగా విద్యార్థులచే ర్యాలీ, పరిసర ప్రాంతాల పరిశుభ్రత కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా 'స్వచ్ఛతా హీ సేవ 2024' కార్యక్రమాన్ని ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. 'స్వభావ్ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత' నినాదంతో ఈ కార్యక్రమాలుచేస్తున్నామని వివరించారు. పినాకిని యూత్వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు మాట్లాడుతూ.. మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణతోనే స్వచ్ఛ గ్రామాలుగా రూపుదిద్దుకుంటాయన్న మహాత్మా గాంధీ నినాదంతోదీన్నిచేపడుతున్నారు. స్వచ్ఛభారత్ మిషన్ ప్రారంభించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా స్వచ్ఛభారత్ దివస్‌ను చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.నిర్మల, ఉపాధ్యాయులు షేక్ మస్తాన్, ఎన్‌సీసీ ఆఫీసర్ కె.దీప్తి, స్రవంత్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పశువుల మేత కోసం భూమి పోరాటం

- న్యాయం అడిగితే.. బెదిరిస్తారా?
- అధికారులు తీరుపై గ్రామస్తుల ఆందోళన
- హైకోర్టు ఉత్తర్వులు దిక్కిరిస్తున్న అధికారులు
- స్పందన లేని రెవెన్యూ అధికారులు
- నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అధికారులు





**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** ప్రజలకు అవసరాలకు ఎంతో ఉపయోగపడే భూమిని ఫారెస్ట్ అధికారులు అక్రమంగా బోగస్ గెజిట్ ద్వారా స్వాధీనం చేసుకొని హైకోర్టు ఉత్తర్వులను సైతం ధిక్కరిస్తూ ఓ అధికారి స్వలాభం కోసం మొక్కలు నాటడం ఎంతో దారుణమంటూ మండలంలోని విరువూరు గ్రామస్తులు శనివారం ఆ భూమి వద్దకు చేరుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ముడియాల మురళి మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. గత 80 సంవత్సరాలుగా హైకోర్టులో కేసు వేసి గ్రామంలోని పశువుల మేత కోసం భూమి పోరాటం చేస్తుంటే 2017 హైకోర్టును ఆశ్రయించగా 2012లో కోర్టు 10పాయింటులతో తీర్పు ఇచ్చారని అందులో గ్రామస్తులు, రెవెన్యూ అధికారులు, ఫారెస్ట్ అధికారులు, సమన్యంతో సర్వే చేయించుకోవాలని సూచనలు ఇచ్చిందని, అయితే ఓ అధికారి అత్యుత్సాహం ప్రదర్శించి మొక్కలు నాటేందుకు ప్రయత్నం చేస్తుండగా 2024 జులైలో తిరిగి గ్రామస్తులు హైకోర్టును ఆశ్రయించగా జులై 30వ తేదీన హైకోర్టు స్టేటస్కో ఇచ్చి ఆ భూముల పనులు చేయవద్దని సూచించినా, కోర్టు ఉత్తరాలను పట్టించుకోకుండా ఓ అధికారి ఇష్టాను సారంగా వ్యవహరించి ఆగస్టు నెలలో మొక్కలు నాటారని ఆ భూమిలో మొక్కల పెంపకం చేయవద్దని ఉత్తర్వులు ఉన్న స్వలాభం కోసం, కాసులకు కక్కుర్తి పడి ఉన్నత అధికారి మొక్కల నాటారని, ఇదేమిటిని అడిగితే మాపై నాన్ బెయిలబుల్ కేసులు పెడతామంటూ గ్రామస్తులను బెదిరిస్తున్నారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. 1967 లో ధనికుల నరసింహ కూడా కోర్టుకు వెళ్లారని అప్పుడే కోర్టు గ్రామస్తులతో చర్చించి గ్రామసభలు పెట్టి ఫారెస్ట్ అనుకూలమైన భూమిని తీసుకోవాలని తెలిపారని, గేజింగ్ ఫారెస్ట్ ఏరియా అని అక్కడ ఉన్న మొక్కలను కాపాడేలే తప్ప కొత్త మొక్కలను నటవద్దని ఆదేశాలు ఇచ్చారని కానీ ఇక్కడ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. జాయింట్ సర్వే చేయటకు ఫారెస్ట్ అధికారులు మెత్తని నేల తమదంటూ ఆఫీసులలో మ్యాపులు తీసుకొని భూమిని స్వాధీనం చేసుకోవడం దారుణమని అన్నారు. సర్వే నెంబర్ 518లో 1113 ఎకరాల భూమి ఉందని రికార్డులు చూపిస్తున్నారు. కానీ మిగిలిన భూమి ఏమైపోయిందని రెవెన్యూ అధికారులు కూడా ఈ విషయంపై తమకు ఏమి తెలియనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రెవెన్యూ భూములు తీసుకున్న ఆ శాఖ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు ప్రవర్తిస్తున్నారని, కనీసం కోర్టు ఉత్తర్వులను సైతం రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిరువ్యాపారం చేసుకొనే మహిళలకు
# ప్రధాన మంత్రి స్వనిధి పథకం

- షూరిటి లేకుండా రూ.20వేలు లోన్ బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** దేశంలోని వీధి వ్యాపారుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి స్వానిది అనే పథకం ద్వారా రూ.20వేల రూపాయలు లోన్ ఇస్తుందని దీనికి ఎలాంటి షురూటి అవసరం లేదని చిన్న వ్యాపారం చేసుకున్నే మహిళలు ఈ ఋణం పొందవచ్చని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి అన్నారు. నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి కూరగాయలు మార్కెట్ సముదాయంలోని వ్యాపారస్తులతో ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పేద మధ్య తరగతి ప్రజల కోసం అనేక పథకాలు అమలు చేస్తుందని తెలియజేశారు. ఈ క్రమంలో పలువురు వ్యాపారస్తులు బీజేపీ సభ్యత్వం పొందారు.

## ఆర్‌ఎస్‌ఆర్ కళాశాలలో అథ్లెటిక్ మీట్



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం అథ్లెటిక్ మీట్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థిని విద్యార్థులకు, పురుషులు, మహిళల అధ్యాపకర సిబ్బందికి వేరువేరుగా ఆటల పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ మీట్ నందు డిస్కస్ త్రో, జావ లెన్త్రో, రన్నింగ్ రేస్, రిలే రన్నింగ్ రేస్ వంటి స్పోర్ట్స్‌ని విడివిడిగా నిర్వహించినట్లు తెలిపారు. గెలుపొందిన విజేతలకు స్పోర్ట్స్ డే రోజు బహుమతులను అందజేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో ఆర్‌వి రమణారెడ్డి ఫిజికల్ డైరెక్టర్ ఏ.కిరణ్‌కుమార్ అన్ని విభాగాల అధిపతులు అధ్యాపకులు అధ్యాపకర సిబ్బంది విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం




**వరికుంటపాడు మేజర్‌న్యూస్ :** రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్ అన్నారు. మండల కేంద్రమైన కనియంపాడు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచన మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, సచివాలయ సిబ్బంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటింటికి తిరుగుతూ స్టిక్కర్లు అతికించి, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వందరోజుల పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ఇటీవల విజయవాడలోని భారీ వర్షాలకు నష్టపోయిన వరద బాధితులను ఆదుకోవటంతోపాటు నష్టపోయిన వారికి ఆర్థిక సహాయం చేశారని తెలిపారు. ఇటీవల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం 1452కోట్లు విడుదల చేసిన సంగతుల గురించి ప్రజలకు వివరించడం జరిగిందని అన్నారు. రాష్ట్రం ఎంత ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రజలకిచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారికి డాక్టర్ ప్రణీత్ ఆర్థిక సాయం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడుకు చెందిన పఠాన్ హబీబాకు ఆత్మకూరు ఎస్‌వి ప్రజావైద్యశాల ఎండీ, డాక్టర్ వింజం ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ ప్రణీత్ శనివారం ఆర్థిక సహకారం అందచేశారు. మర్రిపాడులో టీ దుకాణం నిర్వహించుకుంటున్న మస్తాన్ కుమార్తె హబీబా క్యాన్సర్‌తో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న డాక్టర్ ప్రణీత్ తమ ఆసుపత్రికి వారిని పిలిపించి రూ.20వేలు ఆర్థిక సహకారం అందచేశారు. తమ పాప వైద్యానికి సహకారం అందించిన డాక్టర్ ప్రణీత్ కు పఠాన్ మస్తాన్ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు డాక్టర్ మెంటా వెంకట సందీప్, డాక్టర్ కుమార్, తోడేటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు శ్రీ విజేత విద్యార్థి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక శ్రీ విజేత ఇంగ్లీష్ మీడియం నందు 9వ తరగతి చదువుతున్న ఎం.శివ దినేష్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని పాఠశాల కరస్పాండెంట్ జి.కామాక్షి నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20 వ తేదీన నెల్లూరు జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ వారు నిర్వహించిన అండర్-19 ఎంపిక పోటీలో టెన్నిస్ బాల్ క్రికెట్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా జట్టు లో స్థానం సాధించినట్టు ఆమె తెలిపారు. ఈనెల 22వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం లో నిర్వహించే అండర్-19 టెన్నిస్ బాల్ క్రికెట్ చాంపియన్ షిప్-2024లో పాల్గొంటాడని ఆమె తెలిపారు. తమ పాఠశాల విద్యార్థి రాష్ట్ర స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలకు ఎంపికవడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ జి.కామక్షినాయుడు ఉపాద్యాయులు కె.మాల్యాద్రి, సుష్మిత, మౌనిక, ఈశ్వర్ రెడ్డి, శ్రీహరి, ఇందిర, హాసన్, అబిద్, క్రాంతి ఎంపికైన విద్యార్థికి అభినందనలు తెలియజేశారు.

## నిర్వీర్యమైన వ్యవస్థను గాడిన పెడుతున్న చంద్రబాబు



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** వందరోజుల కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజల సంతోషంగా ఉన్నారని నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం గంగపట్నం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి ప్రచారం చేస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. అలాగే వ్యవస్థలను తిరిగి పునర్నిర్మిస్తున్న కూటమి ప్రభుత్వం ఎంతో మంచిగా పని చేస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం వందరోజుల పాలన ప్రజలు మెచ్చుకునే విధంగా ముందుకు పోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సీనియర్ నాయకుడు కొండూరు సుధాకర్ రెడ్డి, కొండూరు వెంకటరమణారెడ్డి, బొద్దుకూరు సుధీర్, మారుబోయిన జనార్ధన్ గౌడ్, కంసాని మల్లికార్జున, మెట్ట రమేష్ రెడ్డి, బిజెపి నాయకులు కేతిరెడ్డి అవినాష్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కావ్యను కలిసిన న్యాయవాది



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పురపాలక సంఘ న్యాయ సలహా దారునిగా నియమితులైన పీవీ శివ ప్రసాద్‌రెడ్డి కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం న్యాయవాది పి.వి. శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. కావలి మున్సిపాలిటీ న్యాయ సలహాదారునిగా నియమించుటకు సహాయ సహకారాలు అందించిన కావలి శాసనసభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# రీసైక్లింగ్ యూనిట్‌కు పంచాయతీ సహకారం ఇస్తాం

## స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పంటపాలెం కేంద్రంగా ఆయిల్ ఉత్పత్తి సాగిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ యాజమాన్యాల విజ్ఞప్తి మేరకు రీసైక్లింగ్ విధానానికి పంచాయతీ పాలకవర్గం సహకారం ఇస్తుందని స్థానిక సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులు హామీ ఇచ్చారు. శనివారం ఈ పంచాయతీలో పామాయిల్ ఫ్యాక్టరీల అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని జరిపారు. స్థానిక పంచాయతీ పాలకవర్గంతో పాటు అధికార పార్టీ నాయకులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, ఎంపిటిసి సభ్యులు రావి విజయ్ కుమార్ రెడ్డి, స్థానిక వైసీపీ నాయకులు పార్లపల్లి దిలీప్ రెడ్డి, మాదినేని మల్లికార్జున్ నాయుడు, చెంగారెడ్డి, టిడిపి నాయకులుయదనపర్తి శ్యామ్ రెడ్డి, గ్రామ సచివాలయం అధికారి రావుల వెంకటేశ్వర్లు, ఫ్యాక్టరీల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని మీ ప్రాంతాల్లో చెత్తాచెదారం తొలగించారు. సంచుల్లో ఈ చెత్తను వేసుకుని డాక్టర్‌ల వేసి డంపింగ్ యార్డుకు తరలించారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపద్యంలో అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీ నాయకులు పారిశుధ్యంను మెరుగు పరిచే ప్రక్రియపై సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ జరిగింది. ప్లాస్టిక్ వద్దు పర్యావరణం ముద్దు అనే శ్లోకాన్ని అన్ని వీధుల్లో వినిపించారు. ప్లాస్టిక్ రహిత వస్తువులు వాడాలని గ్రామస్తులకు తెలియజేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం జరపడం మంచిదే అయినప్పటికీ ఫ్యాక్టరీ యాజమాన్యాలు ప్లాస్టిక్ వాడొద్దని చెప్పినప్పుడు గోనె సంచులు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. పంచాయతి తరపున ఈ అంశాన్ని పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ఈపూరు, దొరువుల పాలెం, పంటపాలెం గ్రామాల ప్రజలకు ఉన్న సమస్యలను ఫ్యాక్టరీల యాజమాన్యాలు పరిష్కరించాలని సర్పంచ్ డిమాండ్ చేశారు. పర్యావరణ పరిరక్షణకు తాము ఎప్పుడు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి తిన్నెలపూడి బ్రహ్మానందం, గ్రామస్తులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాబూజీకి నివాళులర్పించిన అఖిలభారత పద్మశాలి సంఘం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా శనివారం అఖిలభారత పద్మశాలి సంఘం నెల్లూరు జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత పద్మశాలి చేనేత జాతీయ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాదయ్య మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ నిరంకుశ నిజాం వ్యతిరేక తెలంగాణ ఉద్యమంలో ప్రముఖులలో ఒకరు కొమరం భీం జిల్లా వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27వ తేదీ కొండా లక్ష్మణ్ బాపూజీ జన్మించినారు స్వాతంత్ర ఉద్యమంలో నిరంకుశ నిజాం వ్యతిరేకంగా ఉద్యమంలో పాల్గొన్నారు. 1952లో మొదటిసారిగా ఆసిఫాబాద్ నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నికయ్యారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఆ తర్వాత 1971 వరకు శాసనసభ్యులుగా కొనసాగినారు నికార్సైన తెలంగాణ వాది తెలంగాణ రాష్ట్రం కోసం 1969 ఉద్యమంలో తన యొక్క మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసిన మహోన్నత వ్యక్తిని ఆయన తెలియజేశారు. 2009 2012 వరకు తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత సహకార రంగాన్ని మొదట ప్రారంభించిన వ్యక్తి అని తెలిపారు. అఖిల భారత పద్మశాలి సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ 1938లో పూర్వక్కుల ఉద్యమ సంగ్రామంలో పాల్గొని పుత్లి బౌలీలో అరెస్ట్ అయినారు. బాపూజీ 1940 న్యాయవాది వృత్తి చేసేటప్పుడు నిజాం ప్రభుత్వ వ్యతిరేకంగా పనిచేసే వారి తరపున కేసులు వేసి విజయం సాధించినారు. బాపూజీ 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో మరియు వందేమాతర ఉద్యమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ మహాను భావుడు చేసిన గొప్ప పనుల గురించి అందరికీ గుర్తించే విధంగా ప్రసంగం చేసినాడు ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గ ఇన్చార్జి సోమాగోపాల్ జిల్లా ఉపాధ్యక్షులు జొన్నదులు వేణుగోపాలయ్య జిల్లా కార్యదర్శి ఆకురాతి లక్ష్మీకాంతం జిల్లా కార్యవర్గ సభ్యులు చింతగింజల శ్రీధర్ డాక్టర్ మారం సుధాకర్ చేబ్రోలు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కంటైనర్ టెర్మినల్ బహిరంగ సభను విజయవంతం చేద్దాం : సీఐటీయు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** అదాని కృష్ణపట్నం పోర్టులో మూతబడి ఉన్న కంటైనర్ టెర్మినల్‌ను పునరుద్ధరణ చేసే ప్రక్రియలో ఈనెల 22వ తేదీన ముత్తుకూరు మండలంలో నిర్వహిస్తున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు మోహన్ రావు మండల ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం బస్టాండ్ సెంటర్ వద్ద ఈ కార్యక్రమానికి సంబంధించి ఆటో జాతాను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. అన్ని గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. కంటైనర్ సేవలు లేకపోవడం వల్ల పదివేల మంది ఉపాధి కోల్పోయారని అనేక కంపెనీలు మూతపడినాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితోపాటు కాకాణిగోవర్ధన్ రెడ్డి కూడా విమర్శలు మానుకొని మూతపడిన కంటైనర్ టెర్మినల్ వ్యవస్థను తెరిపించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంకయ్య ,శ్రీనివాసులు,రాధయ్య , కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# 33వ డివిజన్‌లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నేడు 33వ డివిజన్లో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను వివరించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. 3000 రూపాయల పెన్షన్‌ను 4000 రూపాయలు చేసి ఒకటో తేదీ ఇంటింటికి వచ్చి పెన్షన్‌ను అందిస్తున్న ఘనత చంద్రబాబుకి దక్కుతుంది. పేదోళ్ల ఆకలిని తీర్చే అన్నా క్యాంటీన్ ను తిరిగి ప్రారంభించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన పనులను ప్రజలకు వివరిస్తుంటే ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తున్నది. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కరణం మంజుల, క్లస్టర్ ఇంఛార్జులు మన్నెం పెంచల నాయుడు, జలదంకి సుధాకర్, టీడీపీ నాయకులు హజరత్ నాయుడు, బీజేపీ నాయకులు మండ్ల ఈశ్వరయ్య, జనసేన నాయకులు లాల్ మస్తాన్, స్థానిక నాయకులు తుమ్మల శ్రీనివాసులు నాయుడు, మౌలాలి, వెంకట రమణయ్య, నాని, ఈశ్వరయ్య, పవన్, కళ్యాణి, పెంచలయ్య, ఆనంద్, సోమశేఖర్, రత్నం, రమణయ్య, శ్రీనివాసులు, వెంకటేష్, నిర్మలమ్మ, అశోక్, సుబ్బారాయుడు, మురగ, చంద్ర, వెంకటేష్, శ్రీనివాసులు, మజీద్, అస్లాం, అలగల దయాకర్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# బీటీఏ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** బహుజన టీచర్స్ అసోసియేషన్ నెల్లూరు నగర శాఖ సర్వసభ్య సమావేశం దర్గామిట్ట ఎంపీయుపీ స్కూల్ నందు శనివారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. నగర గౌరవ అధ్యక్షులుగా సిహెచ్ సుబ్బారాయుడు, అసోసియేట్ అధ్యక్షులుగా జి.నరేంద్రబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జి.శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా టీ.మల్లికార్జున, అదనపు ప్రధాన కార్యదర్శిగా పి.సుబ్బయ్య, డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా సిహెచ్ మురళీకృష్ణ, కోశాధికారిగా ఏ రాంబాబు, ఆడిట్ సెక్రటరీ సిహెచ్ నరసింహన్, ప్రచార కార్యదర్శి పి.రమేష్, నగర మహిళా కార్యదర్శి కే.వాణిశ్రీ, ఉపాధ్యక్షులుగా ఎన్.హరి, వి.బ్రహ్మయ్య, ఈ.రంగారావు, ఎస్ సౌజన్య, పి.మోహన్ రావు, కార్యదర్శులుగా పి.శ్రీనివాసులు, కే.దేవానంద్, ఎం.హరిబాబు, ఎం.పెంచలయ్య ఈ.మార్కండేయులు, ఎస్.రమేష్, ఖురేషి కిరణ్ కుమార్, మహిళా కార్యదర్శి సిహెచ్ శాంతి జానా శైలజ జి.కనిమోజీ, రాష్ట్ర కౌన్సిలర్లుగా పి.వేణుగోపాల్, కె.తిరుపతయ్య, బి.భాస్కరయ్య ఎన్నికయ్యారు. నెల్లూరు నగర కమిటీని నగర సర్వసభ్య సమావేశం నందు సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించి ఎంపిక చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులుగా బీటీ రాష్ట్ర కోశాధికారి పి ఆదినారాయణ, కల అధికారిగా బీటీ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి మాల్యాద్రి పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర శాఖా వారు నగర శాఖకు ప్రత్యేక హెూదా ఇవ్వడం జరిగింది. నూతన కమిటీకి ఎన్నికైన సభ్యులను వారి స్నేహితులు ఇతర సభ్యులు శాలువా, పూలమాలతో అభినందన తెలిపారు.

## రక్షణ కల్పించండి : ఏసీ మెకానిక్ సయ్యద్ షకీల్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని పద్మావతి సెంటర్లో నివాస ఉంటున్న సయ్యద్ షకిల్ ఏసీ మెకానిక్ గా జీవనం సాగిస్తున్న తనకు ప్రాణ హానీ ఉందని రక్షణ కల్పించాలని పోలీస్ అధికారులను కోరారు. శనివారం నెల్లూరు నగరంలోని జర్నలిస్ట్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తన పనిని మెచ్చుకుని కంపెనీ వాళ్ళు సొంతగా ఏజెన్సీ పెట్టుకోమనడంతో తన తాత ఇచ్చినటువంటి ధనలక్ష్మిపురంలో సొంత ఇల్లును అమ్మి ఆ డబ్బులతో వ్యాపారం చేయాలని అనుకున్నాను. ఈ క్రమంలో తన భార్య తండ్రి అయినటువంటి వెంకటేశ్వరంలో నివాసం ఉన్నటువంటి మామ దగ్గరికి వెళ్లి విషయం చెప్పగా దానికి ఆమోదించి తనకు ఇవ్వాల్సిన రెండు లక్షల కూడా చెల్లించాలని కోరారు. దీనికి సరే అని ఇల్లు అమ్మకానికి పెట్టగా ధనలక్ష్మిపురంలో ఉన్నటువంటి తన నివాసం దగ్గరకు వచ్చి గొడవ చేసి ఇబ్బంది పెట్టారు. అనంతరం వెంకటేశ్వరంలో తన అత్తగారింటికి వెళ్లితన భార్య తీసుకురావడానికి అక్కడికి వెళ్ళగా తనమీద తన మామ బావ మరదలు కొంతమంది మారణ ఆయుధాలతో దాడి చేయడంతో రెండవ నగర పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా వారు నెల్లూరు పెద్ద హాస్పిటల్‌కు పంపించగా అక్కడ ట్రీట్మెంట్ తీసుకోవడం జరిగింది. తనకు న్యాయం చేయాలని కోరాడు.

## అవుపవిత్రం చేసిన వారిని వెంటనే శిక్షించాలి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** తిరుమల లడ్డును అపవిత్రం చేసిన వారిని వెంటనే శిక్షించాలంటూ నెల్లూరు సంతపేట ఆంజనేయ స్వామి గుడి నుంచి నర్తకి సెంటర్ వరకు నిరసన ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమంలో కప్పిర శ్రీనివాసులు ఉచ్చి భువనేశ్వరప్రసాద్ కపిర రేవతి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే మన ప్రభుత్వం..



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం 100 రోజులు పూర్తి కాబడిన నేపథ్యంలో ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంను, సర్వేపల్లి నియెజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి ఆదేశాలు మేరకు వెంకటాచలం మండలం, రామదాసుకండ్రిగ గ్రామ పంచాయతీ పరిధిలో రామదాసకండ్రిగ గ్రామం నందు డోర్ టూ డోర్ వెళ్లి వివరంచారు. ఈ కార్యక్రంలో స్థానిక నాయకులు వేడిచర్ల రమణ, వేడిచర్ల శోభన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వీఎస్‌యూలో జాతీయ స్థాయి వర్క్‌షాప్




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వ విద్యాలయంలో శ్రీ పొట్టి శ్రీరాముల భవనంలో జాతీయ స్థాయి వర్క్‌షాప్ – ఔషధ పరిశ్రమలో గ్రీన్ కెమిస్ట్రీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్ విజయభాస్కర రావు గౌరవఅతిథిగా, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఉపకులపతి మాట్లాడుతూ.. "గ్రీన్ కెమిస్ట్రీ సూత్రాలను ఔషధ పరిశ్రమలో అనుసరించడం ఎంత ముఖ్యమో, పర్యావరణ రక్షణలో ఇది ఎంతటి కీలక పాత్ర పోషిస్తుందో వివరించారు. తక్కువ వ్యర్థాలతో, పర్యావరణ హాని లేకుండా ఉన్నత స్థాయి ఔషధాలను ఉత్పత్తి చేయడం అవసరమని,ఆయన పేర్కొన్నారు. అనతరం విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత మాట్లాడుతూ.. పర్యావరణహితం, సురక్షితమైన ఔషధ ఉత్పత్తి ప్రక్రియలు, సేంద్రియ రసాయన శాస్త్రంలో తాజా పరిణామాలపై ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్ అవకాశాలపై చర్చ జరిగింది. ఈ వర్క్‌షాప్‌లో ఆచార్య ఎల్ రమేష్ గర్దాస్ డిపార్టుమెంటు అఫ్ కెమిస్ట్రీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ మద్రాస్ చెన్నై, ఆచార్య ఏజీ దాము, డిపార్టుమెంటు అఫ్ కెమిస్ట్రీ యోగి వేమన యూనివర్సిటీ కడప, ఆచార్య ఉమా వెంకట సతీష్ ల్యాబ్ ఆపరేషనల్ మేనేజర్ ఇంటర్ ఫీల్డ్ లాబరేటరీ విశాఖపట్నం, ప్రముఖ శాస్త్రవేత్తలు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్స్ ఆచార్య సిహెచ్ విజయ, వీఎస్‌యూ కావాలి కళాశాల ప్రిన్సిపల్స్ ఆచార్య టి.వీరా రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా డాక్టర్ వై.విజయ, డాక్టర్ పి.త్రివేణి, యాన్ పుండరీ, కె.సాయి లేఖ్య డాక్టర్ వి.కృష్ణ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనారు.

# స్వచ్ఛ భారత్‌లో భాగంగా స్వచ్ఛ సాగర్ సురక్ష కార్యక్రమం




**కావలి, మేజర్‌న్యూస్ :** రూరల్ మండలం తుమ్మలపెంట సముద్ర తీర ప్రాంతంలో ఇన్ కాయిస్ హైదరాబాద్ సంస్థ, మత్స్యకార సంక్షేమ సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ తీర పరిశుభ్ర దినోత్సవం సందర్భంగా స్వచ్ఛ భారత్‌లో భాగంగా స్వచ్ఛ సాగర్ సురక్ష సాగర్ కార్యక్రమాన్ని శనివారం కావలి తుమ్మలపెంట సముద్ర తీరాన ఉదయం నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా భూమండలం చుట్టూ మనకోసం ఉన్న ముఖ్యమైన వనరుల్లో సముద్రం ఒకటి. కాలుష్యం నుండి కోట్లాది జల, జీవరాశులను కాపాడుకునేందుకు తీర ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచడానికి ప్లాస్టిక్ వినియోగం సముద్ర జీవులను ఎలా సర్వం నాశనం చేస్తున్నాయి, మత్స్యకారులకు జీవనం ఉపాధి ఎందుకు దొరకటం లేదు అనే వాటిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల్లో సామూహిక, పరివర్తనతో పర్యావరణ పరిరక్షణకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం. సముద్రం యొక్క సమాచార సేవలను అందించడంలో ఇంకా సంస్థ యొక్క కీలక పాత్ర గురించి ఆ సంస్థ ప్రతినిధి శివకుమార్ క్షుణ్ణంగా వివరించారు. సంభవ్య, ఫిషింగ్ జోన్ సలహాలు మరియు సునామి, ముందస్తు హెచ్చరికలు అధిక అలలు తుఫాను హానికరమైన ఆల్గల్, బ్లూమ్ వాటి గురించి వివరించారు. సముద్ర పర్యావరణాల పరిరక్షణకు దోహదం చేస్తాయని భూమంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వివిధ సంస్థలు దేశవ్యాప్తంగా తీరాలలో ప్రచారాలను నిర్వహించి వారికి అవగాహన కల్పిస్తున్నారు. అలాగే వనరులు బాధ్యతాయుత వినియోగాన్ని ప్రోత్సహించడం, మూలంవద్ద ముఖ్యంగా గృహాలు కమ్యూనిటీ వ్యర్థాలను వేరు చేయడానికి ప్రోత్సహించడం, సాధ్యమైనంతగా సముద్రాన్ని కలుషితం కాకుండా చూడాలని వారు కోరారు. సమాజం పరిశ్రమలు ప్రభుత్వ సంస్థలు, శాస్త్రీయ సమాజానికి సమాచారం, సలహాలు సేవలు క్రమబద్ధమైన, కేంద్రీకృతపరిశోధనల ద్వారా నిరంతరం సముద్ర పరిశీలనలు, స్థిరమైన మెరుగైన వాటి ద్వారా సముద్ర మోడలింగ్ మార్పులు చేయడమే ముఖ్యమని తెలిపారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ మత్స్యకార జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కావలి వేణు మాట్లాడుతూ.. తీరములు అక్రమంగా చొరబడుతున్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన కడలూరు గురించి రాష్ట్ర, కేంద్ర అధికారుల దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి ఏడీ శ్రీనివాస్ మెరైన్ పోలీస్, గ్రామ కాపు బాబు, మత్స్యకార సమితి రాష్ట్ర నాయకులు లక్ష్మీనారాయణ, గ్రామ పెద్దలు, ఏపీ ఫిషరీస్ డెవలప్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కొలనులో బీజేపీ సభ్యత్వాలు నమోదు కార్యక్రమం

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండలంలోని శ్రీకొలను గ్రామంలో బిజెపి సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశ బీజేపీ అధ్యక్షులు పిలుపుమేరకు మండల బిజెపి అధ్యక్షులు చెంచులు రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకొలను గ్రామంలో అరుందతీయవాడలో బీజేపీ సభ్యులుగా చేరిన శ్రీ మాతా పరమేశ్వరి యూత్ బిజెపి పార్టీ సభ్యత్వాన్ని తీసుకున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా అధ్యక్షులు చెంచులు రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకున్న సంస్కరణలు, ఎస్సీ పల్లెల్లో యువకులు బీజేపీ పట్ల, మోడీ పట్ల ఆకర్షితులు అవుతున్నారని తద్వారా బీజేపీలో చేరుతున్నారని తెలిపారు. యువత బీజేపీలో చేరడం శుభపరిణామం అని తెలిపారు అనంతరం శ్రీకలను టిడిపి సీనియర్ నాయకులు నంది వివేకానంద రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు చెంచులు రెడ్డి ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం బ్రోచర్లు, స్టిక్కర్స్ ఆవిష్కరణ కార్యక్రమం జరిపి ఇంటింటికి ఇది మంచి ప్రభుత్వం వివరాలు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉసురుపాటి ఆది లక్ష్మమ్మ, వీఏఓ షరీఫ్ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దర్గాలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ సయ్యద్ ఖాజా నాయబ్ రసూల్ వారి దర్గాలో రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ సీఈవో ఆదేశాల మేరకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛతహి సేవా కార్యక్రమాన్ని శనివారం దర్గా ఈఓ షేక్ మొహమ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా పరిసర ప్రాంతాలను సిబ్బంది పరిశుభ్రం చేసి బ్లీచింగ్ చల్లారు పరిసర ప్రాంతాల్లో అక్కడక్కడ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఈవో దర్గా భక్తులకు పలు సూచనలు చేశారు దర్గాకు వచ్చే భక్తులు తమ పరిసర ప్రాంతాలు తాము ఉన్నచోట శుభ్రంగా ఉంచుకోవాలని చెత్త చెదారం ప్లాస్టిక్ గ్లాసులు పేపర్ ప్లేట్లు కవర్లు దర్గా వారు ఏర్పాటు చేసిన డస్ట్ బిన్లలో మాత్రమే వేయాలన్నారు. దర్గా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి దర్గా పవిత్రతను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా ఏఈవో షేక్ షరీఫ్, అకౌంటెంట్ ఖాజా హుస్సేన్, దర్గా ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు సిహెచ్ చిన్నయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు నచ్చేలా 100 రోజుల చంద్రన్న పాలన



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజారంజక పాలన సాగిస్తోందని తెలుగుదేశం యువ నాయకులు అన్నారు. మండలంలోని యాదవ వీధిలో ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా పింఛను రూ 4వేలకు పెంపు టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్ల పునః ప్రారంభించినట్లు వివరించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తూనే సంక్షేమపథకాలు అమలు చేస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. రాబోవుకాలంలో సంపూర్ణ సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్నార్పు వినోద్, ఎర్రగర్ల రాము, రాయదుర్గం మహేష్, సచివాలయం సిబ్బంది దీప్తి, ఏఎన్ఎం హైమావతి, టీడిపి కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఆత్మకూరు ఎమ్మెల్యే, దేవాదాయ ధర్మాదాయ శాఖా మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి సూచనలతో 22వతేదీనఆదివారం ఉదయం 10 గంటలకు ఏఎస్ పేట మండలం హసనాపురం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు తెలిపారు కావున మండలం లోని అన్నీ గ్రామాల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా కోరారు.

## 20వ వార్డులో పారిశుధ్య కార్యక్రమాలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని 20వ వార్డులో ఆర్యవైశ్య నాయకులు తిరువిధి ప్రసాద్ ఆధ్వర్యంలో సైడు కాలువ పూడిక తీత పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత నాలుగు సంవత్సరాల వైకాపా పాలనలో 20వ వార్డులో పారిశుధ్య పనులు, డ్రైనేజీ పూడిక తీత పనులు చేపట్టలేదని తెలిపారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చొరవతో మున్సిపల్ సిబ్బందితో కలిసి వార్డులో దగ్గరుండి సైడ్ కాలువలు, పారిశుధ్య పనులను చేయించడం జరిగిందని, ఈ సందర్భంగా కావలి పట్టణ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెంచలయ్య, పాలడుగు మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ పేటలో చోరీ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని దర్గా వెనుక వైపున ఉన్న వీధిలో నివాసముంటున్న షేక్ హబీబా అనే వృద్ధురాలి ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు శనివారం చోరీకీ పాల్పడినట్లు బాధితురాలు తెలిపారు. ఈ మేరకు ఇంటి లోపల ఉన్న బీరువాలోని లక్ష రూపాయలు నగదుతో పాటు వెండి పట్టీలు ఇతర వస్తువులు చోరీకి గురైనట్లు బాధిత మహిళ షేక్ హబీబా తెలిపారు. తన ఇంటి పక్కన నివాసముంటున్న ఓ మహిళ పై ఆమె అనుమానం వ్యక్తం చేస్తూ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు బాధితురాలు తెలిపారు. ఫిర్యాదును స్వీకరించిన ఎస్ఐ ఏ.సైదులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు విచారణ చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

### అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా చంద్రబాబు పాలన

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## కావలి నియోజకవర్గ ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి



**ధగదర్తి, మేజర్‌న్యూస్ :** అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. కావలి నియోజకవర్గంలోని దగదర్తి మండలం చెన్నూరు మేజర్ పంచాయతీలో శనివారం రెండవ రోజు 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వంలో జరిగిన 100 రోజుల పాలన వివరిస్తూ ఎమ్మెల్యే కరపత్రాలు పంపిణీ చేశారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందన్నారు. 100 రోజులు ఎన్డీఏ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు అందజేసి ప్రజల చేత "ఇది మంచి ప్రభుత్వం" అని అనిపించుకుంటుందన్నారు. అవ్వ తాతల పెన్షన్ 4000, వికలాంగుల పెన్షన్ 6000 చేయడం జరిగిందన్నారు. లక్షలాదిమంది పేదల ఆకలి తీర్చే "అన్న క్యాంటీన్లు", యువత భవిష్యత్తుకు "మెగాడీఎస్సీ" ప్రజల ఆస్తుల భద్రతకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, వరద బాధితులను ఆదుకోవడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతుందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాలు ఉన్నాయని ప్రజల కోసమే పని చేస్తున్నాయని తెలిపారు. మండలంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇల్లు వచ్చేలా కృషి చేస్తానన్నారు. రైతుల కష్టాలు తెలిసిన రైతు బిడ్డను అని, అందుకే డిఆర్ ఛానెల్, డిఎం ఛానెల్ ద్వారా పొలాలకు సాగు నీరు అందిస్తానన్నారు. దగదర్తి - బుచ్చి రోడ్డును త్వరగా పూర్తి చేయిస్తానన్నారు. చెరువుల ఆక్రమణలను తొలగిస్తామని, అన్యాక్రాంతం కాకుండా చూస్తానన్నారు. దామవరం ఎయిర్ పోర్టు కట్టడం కోసం, భూసేకరణ నిమిత్తం 100 రోజుల్లోనే రూ.96 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం జరిగిందన్నారు. దగదర్తిలో త్వరలో అన్న క్యాంటిన్ రాబోతుందన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని ఈ మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీదేవి, దగదర్తి మండల టీడీపీ అధ్యక్షులు అల్లం హనుమంత రావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, కండ్లగుంట మధుబాబు నాయుడు, జలదంకి శ్రీహరి నాయుడు, చెన్నూరు సర్పంచ్ నాయక్, పాపన మల్లికార్జున రెడ్డి, జనసేన నాయకులు వెంకట్ యాదవ్, అధికారులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ కమాండ్ కంట్రోల్ విభాగానికి అందిన ఫిర్యాదులకు త్వరితగతిన పరిష్కారం అందించాలని కమిషనర్ సూర్యతేజ విభాగం సిబ్బందిని ఆదేశించారు. నగర పాలక సంస్థ పరిధిలోని సమస్యల ఫిర్యాదుల కోసం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ విభాగాన్ని కమిషనర్ సూర్యతేజ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ హెల్ప్ లైన్ ద్వారా అందుకున్న ఫిర్యాదులను నిర్దేశిత సమయంలోనే పరిష్కారం అందిస్తున్నందుకు సిబ్బందిని అభినందించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఫిర్యాదుదారులు తమ సమస్యలను 94940 18118 నెంబరుకు వాట్సప్ ద్వారా లేదా 0861-2356777, 0861-2316777 హెల్ప్ లైన్ నెంబర్లకు ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల లోపు తెలియజేయాలని కోరారు. నిర్దేశించిన ఫోన్ నెంబర్లు ప్రజలకు అందుబాటులో ఉండేలా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, కూడళ్లు, సచివాలయ భవనాల్లో ప్రదర్శించి హెల్ప్ లైన్ విభాగంపై విస్తృత ప్రచారం కల్పించాలని కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా అందుకున్న ఫిర్యాదులను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియచేసి తక్షణమే సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని కమిషనర్ తెలియజేశారు.

## విద్యార్థులతోనే ఆరోగ్య సమాజం సాధ్యం : డీఈఓ

**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలో నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలదర్గామిట్ట నెల్లూరు నందు ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖన పోటీలు, ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు ముఖ్య అతిథి జిల్లా విద్యాశాఖ అధికారి పి.వి.జె రామారావు చేతుల మీదుగా సర్టిఫికెట్స్, మెడల్స్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ.. విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజం తయారవుతుందని, నేటి బాలలే రేపటి ఆరోగ్య సమాజం నిర్మాతలు అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏఎంఓ సుధీర్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కలిగి మొక్కలు నాటే కార్యక్రమంలో విరివిగా పాల్గొనాలని సూచించారు. పాఠశాలప్రధానోపాధ్యాయులు కృష్ణా రెడ్డి విద్యార్థి దశ నుంచే పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ కె.పెంచలయ్య, ఏపీఓ ప్రసాద్, డీఎస్ఓ కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు సాయం



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాళెంలోని వివేకానంద స్కూల్‌లో కోవూరు నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాలల కరెస్పాండంట్స్, స్టూడెంట్స్, టీచర్స్ అందరు కలిసి విజయవాడ వరద బాధితుల సహాయార్థం మేము సైతం అంటూ శనివారం అప్పుస్మా ప్రైవేట్ స్కూల్స్ యూనియన్ కోవూరు నియోజకవర్గ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, కార్యదర్శి మల్లేశ్వర్ రెడ్డి, ట్రెజరర్ రాధికా రెడ్డి, గౌరవాధ్యక్షులు రామ సుబ్బారెడ్డిలు వరద బాధితులకు వసూలు చేసిన నిధులను 7,34,071 రుపాయలు జిల్లా అధ్యక్షుడు నేల నూతన శ్రీధర్‌కి ఈరోజు అందజేశారు.




సూర్య www.suryaa.com

రిపోర్టర్స్ కావలెను

తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, దుత్తలూరు, కొండాపురం, బుచ్చి, మనుబోలు, కొడవలూరు, కోవూరు, ఇందుకూరుపేటలలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1, LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు. సెల్: 9000 118811


## సీఎంతో కలిసి ప్రజాదర్బార్‌లో అబ్దుల్ అజీజ్



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నూకసాని బాలాజీ లతో కలిసి నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ శనివారం ప్రజాదర్బార్ గ్రీవెన్స్‌లో పాల్గొన్నారు.

## మండలంలో జోరుగా ప్రభుత్వ కార్యక్రమం



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలంలో శనివారం అన్ని గ్రామాల్లో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ సిబ్బందితో కలిసి గ్రామస్థాయి టీడీపీ, కూటమి నాయకులు చురుకుగా పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను, స్టిక్కర్లను అందించారు. టీడీపీ ప్రభుత్వం 100 రోజుల్లో రాష్ట్ర ప్రజలకు అందించిన సంక్షేమాన్ని గమనించాలని కోరారు. పడమటి ఖమ్మంపాడు గ్రామంలో, టిడిపి సీనియర్ నాయకులు లక్ష్మి రెడ్డి, కత్తి పెంచలయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అసైన్మెంట్ భూములపై ఆర్డీఓ మధులత సమీక్ష



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన చేజర్ల తహశీల్దారు కార్యాలయంను ఆత్మకూరు ఆర్డీవో ఆకస్మిక తనిఖీ చేశారు. అసైన్మెంట్ భూములపై రెవెన్యూ అధికారులతో ఆత్మకూరు ఆర్డీవో కె.మధులత శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలోని అసైన్మెంట్ భూములను రెవెన్యూ సిబ్బంది త్వరితగతిన పరిశీలన చేసి నివేదికను తమకు అందజేయాలన్నారు. దీనిపై ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన విజ్ఞప్తులను రోజులలో భూ సమస్యలను పరిష్కరించా లన్నారు. ఆరోజు వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చేజర్ల తహశీల్దారు ఏవి రమణారావు ఉన్నారు.

# మురుగుళ్ళలో పౌష్టికాహార అవగాహనా ర్యాలీ, సదస్సు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం మురుగుళ్ళ ఎస్‌సికాలనీ అంగన్‌వాడీకేంద్రంలో శనివారం పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా అవగాహనా ర్యాలీ, సదస్సులను నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.నాగేశ్వరమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పర్యవేక్షణలో జరిగిన ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగేశ్వరమ్మ మాట్లాడుతూ పౌష్టికాహార ప్రాధాన్యత గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సరఫరాచేసే పౌష్టికాహారాన్ని గర్భిణీలు, బాలింతలు తప్పకుండా వినియోగించుకోవాలని, దాంతోపాటు తమకు అందుబాటులో ఉండే పోషకవిలువల ఆహారం కూడా తీసుకోవాలని ఆమె కోరారు. పౌష్టికాహారం ఆవశ్యకత, ప్రయోజనాలు తదితరాలను గురించి ఆమె వివరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయిని శ్రీలత, అంగన్‌వాడీ కార్యకర్తలు కె.స్వర్ణ, మారేశ్వరి, జి.పద్మావతి, పలువురు గర్భిణీలు, బాలింతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# చెర్లోయడవల్లిలో పౌష్టికాహార సదస్సు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం చెర్లోయడవల్లి గ్రామంలో శుక్రవారం పౌష్టికాహార సదస్సు నిర్వహించారు. పౌష్టికాహారమాసోత్సవాల్లో భాగంగా ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పర్యవేక్షణలో సూపర్‌వైజర్ ఎన్.కేశవనారాయణమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఈకార్యక్రమం నిర్వహించారు. పౌష్టికాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు. అనంతరం నిర్వహించిన సదస్సులో సూపర్‌వైజర్ నారాయణమ్మ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని, తద్వారా పుట్టే బిడ్డలు కూడా ఆరోగ్యవంగా ఉంటారని పేర్కొన్నారు. గర్భిణీలు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లభించే పౌష్టికాహారం తీసుకోవడంతోపాటు తమకు అందుబాటులో లభించే పోషకవిలువల ఆహారం కూడా తీసుకోవాలని సూచించారు. పౌష్టికాహారం వలన కలిగెడి ప్రయోజనాలను నారాయణమ్మ వివరించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఎస్.విజయమ్మ, కె.శాంతమ్మ, కె.నిరోషా, ఎల్.వసంతకుమారి, పి.పరమేశ్వరి, అంగన్‌వాడీకేంద్రాల సహాయకులు ఎస్.కొండమ్మ, ఎస్.పద్మ, పలువురు గర్భిణీలు, బాలింతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టుకతో లోపాలున్నవారికి ప్రభుత్వ సేవలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని జిల్లాప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో ఉన్న బాలభవితకేంద్రంలో పుట్టుకతో ఏదేని లోపాలున్నవారికి వైద్యసేవలందిస్తున్నామని ఈకేంద్ర వైద్యాధికారి తెలిపారు. కొందరికి వంకరపాదాలు, గ్రహణమొర్రి, తదితర 12లోపాలుంటాయన్నారు. అలాంటి వారికి ప్రభుత్వబాలభవిత కేంద్రంలో వైద్యసేవలు లభిస్తాయన్నారు. పురిటిబిడ్డలనుండి 18సంవత్సరాలలోపువారికిఉచితంగా వైద్యం అందిస్తామన్నారు. న్యూరల్‌ట్యూబ్ డిఫెక్ట్‌లు, డౌన్‌సిండ్రోమ్, గ్రహణమొర్రి, వంకరపాదాలు, పుట్టుకతోనే వినికిడిలోపం, సంక్రమిత కంటిపొర, గుండెసంబంధిత వ్యాధులు, నాడీమండల సమస్యలు, జ్ఞానపరంగా అభివృద్ధిలో ఆలస్యం, మాటలు సరిగా రాకపోవడం తదితర సమస్యలకు చికిత్స అందిస్తామన్నారు. ఈ కేంద్రంలో చిన్నపిల్లల వైద్యులు, వైద్యాధికారి, డెంటల్ వైద్యులు, సామాజిక కార్యకర్తతోపాటు మానసికంగా అభివృద్ధిలేని పిల్లలకు విడతలవారీగా సైకాలజిస్ట్ కౌన్సిలింగ్ చేస్తారన్నారు. శారీరక ఎదుగుదల లోపాలున్నవారికి ఫిజియోథెరపి సౌకర్యం కూడా ఉందన్నారు. ల్యాబ్ సౌకర్యంతోపాటు కంటివిభాగం, స్టాఫ్‌నర్సులు కూడా ఉన్నారని, అవసరమైన వారు ఈ బాలభవితకేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.



# పాతజంగాలపల్లిలో ఇదిమంచిప్రభుత్వం కార్యక్రమం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం నువ్వురుపాడు మజరా పాతజంగాలపల్లిలో శనివారం తెలుగుదేశం నాయకులు "ఇదిమంచిప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం నాయకులు వీరపురెడ్డి సుదర్శనరెడ్డి, కొండ్రెడ్డి రమణారెడ్డి, షేక్ ఖాజావలి తదితరులు గ్రామంలో ఇంటింటికెళ్ళి తెలుగుదేశం ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించే కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోనే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని, మంచి ప్రభుత్వంగా ప్రజల్లో పేరు గడించిందని, ఇంకా అనేక పథకాలకు రూపకల్పన చేస్తున్నరని వారు ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు వీరపురెడ్డి జయరామిరెడ్డి, మారెళ్ళ ఈశ్వరరెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో

# సచివాలయ సిబ్బంది



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం ప్రభుత్వ 100 రోజుల పాలన గురించి రూపొందించిన ఇదిమంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని సచివాలయాల సిబ్బంది ముమ్మరంగా నిర్వహిం చారు. మున్సిపల్ కార్యా లయంలోని ఇరిగేషన్ సచివాలయ విఆర్వో సోమా విజయలక్ష్మి, వెల్ఫేర్‌అసిస్టెంట్ ప్రమీలారాణి తదితరులు తమ పరిధిలోని ఇంటింటికెళ్ళి ప్రభుత్వం విడుదల చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను తెలిపే కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేసి వివరించారు. మున్సిపల్ పరిధిలోని, మండలంలోని గ్రామాల్లోని సచివాలయాల సిబ్బంది కూడా ఇంటింటికెళ్ళి కరపత్రాలను పంపిణీ చేశారు.

# బాలికోన్నతపాఠశాలలో అవగాహనా సదస్సు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో శనివారం పౌష్టికాహార అవగాహనా సదస్సు నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత విద్యార్థినిలకు పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు. విద్యార్థిని దశనుండే సమతులాహారం, పౌష్టికాహారం గురించి అవగాహన పెంపొందించు కోవాలని, తమ పాఠ్యాంశాల ద్వారా కూడా తగిన పరిజ్ఞానం సాధించుకోవాలని ఆమె సూచించారు. కిశోరబాలికలు, గర్భిణీలు, బాలింతలు తప్పకుండా పౌష్టికాహారం తీసుకునేలా విద్యార్థినిలు తమవంతుగా అవగాహన కల్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం.రత్నమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె.కోటేశ్వరమ్మ, ఉపాధ్యాయినిలు టి.కవిత, వి.గీత, అంగన్‌వాడీ కార్యకర్త కె.రమణమ్మ, ఉపాధ్యాయినిలు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నాక్యాంటిన్‌ను పరిశీలించిన కమీషనర్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరుపట్టణంలోని అన్నాక్యాంటిన్‌ను స్థానిక మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్, తెలుగుదేశం నాయకులు పరిశీలించారు. గురువారం సాయంత్రం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేవాలమేరకు మున్సిపల్ కమీషనర్ గోపారం వెంకటరమణమ్మ, తెలుగుదేశం నాయకులు అన్నాక్యాంటిన్‌ను ప్రారంభించిన విషయం విదితమే. నిర్వహణతీరును కమీషనర్, టిడిపి నాయకులు పరిశీలించి వారు స్వయంగా పేదలకు ఉపాహారాన్ని వడ్డించారు. ఈకార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, తెలుగుదేశం నాయకుడు గొట్టిగుండాల బుజ్జిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో పౌష్టికాహార సదస్సు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పడమర హరిజనవాడ అంగన్‌వాడీ కేంద్రంవద్ద ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం.రత్నమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్త డి.పద్మావతి తదితరులు ఏర్పాటుచేసిన పౌష్టికాహార సదస్సుకు ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత హాజరయ్యారు. పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా నిర్వ హించిన ఈ సదస్సులో సునీలత ప్రసంగించారు. గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహార ప్రయోజనాలు, ఆవశ్యకత గురించి అవగాహన కల్పించేలా ముమ్మరంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందరూ తగిన అవగాహన పెంపొందించుకోవాలని, పౌష్టికాహారాన్ని తప్పకుండా తీసుకో వాలని, తద్వారా ఆరోగ్యవంతంగా ఉండాలని ఆమె సూచించారు. సూపర్ వైజర్ రత్నమ్మ కూడా ప్రసంగిస్తూ పోషకవిలువల ఆహారం గురించి, ప్రయోజనాలను గురించి వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, పలువురు గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు వీఎస్‌యూ విశ్వవిద్యాలయం సాయం

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** ఇటీవలి విజయవాడ వరదల కారణంగా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్న సందర్భంలో, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వి.ఎస్.యూ) తమ సహాయక చర్యల్లో ముందడుగు వేసి, బాధితులకు అవసరమైన సహాయం అందించడానికి అడుగులు వేసింది. ఇప్పటికే వి ఎస్ యు ఎన్ఎస్ఎస్ విభాగం వరదల సమయంలో సహాయక చర్యల్లో చురుగ్గా పాల్గొనగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.విజయ భాస్కర రావు నేతృత్వంలో ఎన్ఎస్ఎస్ విభాగం, వాలంటీర్లు విశ్వవిద్యాలయం కళాశాల మరియు అనుబంధ కళాశాల విద్యార్థులు, సిబ్బంది సహకారంతో బియ్యం నిత్యావసర సరుకులు దుప్పట్లు మరియు దుస్తులు సేకరించారు. వీటిని సుమారు 270 కిట్లుగా తయారుచేసి వరద బాధితులకు పంపిణీ చేయడానికి విజయవాడ బయలుదేరారు. శనివారం, విశ్వవిద్యాలయ ప్రధాన ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో, ఉపకులపతి



ఆచార్య ఎస్.విజయ భాస్కర రావు కంటెయినర్‌కి జెండా ఊపి, సహాయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజానికి సేవ చేయడంలో విద్యాసంస్థలు కీలక పాత్ర పోషించాలి. ఎన్ఎస్ఎస్ ద్వారా వరద బాధితులకు సాయం అందించడం విశేషమైన గర్వకారణం అని అన్నారు. ఆయన ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్త ను ప్రోగ్రాం అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ డాక్టర్ కే సునీత కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్ విజయ, కావలి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.వీరారెడ్డి, సమన్వయకర్త డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఎస్బి సాయినాథ్ డాక్టర్ బివి సుబ్బారెడ్డి, పెద్ద సంఖ్యలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## కమీషనర్‌ను సన్మానించిన వైసిపి నాయకులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన గంగాప్రసాద్‌ను శనివారం స్తానిక వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. గంగాప్రసాద్‌ను శాలువాలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఆత్మకూరు మున్సిపల్ అభివృద్ధి, ఇతర విధుల నిర్వహణలో తమవంతుగా సంపూర్ణ సహకార మందిస్తామని వారు కమీషనర్‌కు తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, పట్టణ జెసిఎస్ కన్వీనర్, మాజీ జెడ్పిటిసి మెంబర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు నోటి విజయజ్యోతి, మొలబంటి రాజశేఖర్, కొండా స్వరూపారాణి, టి.తిరుపతమ్మ, గుడి సంధ్య, పుచ్చలపల్లి రాధిక, చెరుకూరు కామాక్షయ్యనాయుడు,షేక్ మహబూబ్‌బాషా, వైసిపి నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి,ముజీబ్, ప్రతాప్, నందవరం ప్రసాద్, ముజీబుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి : కాకర్ల



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** పంచాయతీ సర్పంచులు తమ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలో సిసి రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు. మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పబ్బులేటిపల్లి ప్రాథమిక పాఠశాల ను సందర్శించి, మండల విద్యాశాఖ అధికారి ఎస్కే మస్తాన్ వలి ,సర్పంచ్ ఆదెయ్య, ఆధ్వర్యంలో పాఠశాలలో మొక్కలు నాటించడం జరిగింది. ఈ మొక్కను ఈ గ్రామానికి వచ్చిన ప్రతిసారి తాను గుర్తుపెట్టు కుంటానని తెలిపారు. ఏ గ్రామం అయితే రోడ్డుకి ఇరువైపులా మొక్కలను అందంగా పెంచు తుందో ఆ గ్రామం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పాఠశాలలో ప్రతి విద్యార్థినీ విద్యార్థులు చేత ఒక మొక్కను నాటించి ఆ మొక్క పురోగతిలో ఆ విద్యార్థి బంగారు భవిష్యత్తును చూసుకునేలా చూడాలని తెలిపారు.

# రూరల్ వైసీపీ ఇన్‌చార్జ్ ఆనం వద్దకు తరలివస్తున్న నేతలు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆన్ విజయకుమార్ రెడ్డి వద్దకు తరలివస్తున్న నేతలు నెల్లూరు రూరల్ జెసిఎస్ కోఆర్డినేటర్ చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రూరల్ పలు గ్రామాల వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా నెల్లూరు రూరల్ 28వ డివిజన్ ఇన్‌చార్జ్ మదన్ మోహన్ రెడ్డి మరియు పలు డివిజన్లో ఇంచార్జ్‌లు కార్యకర్తలు అభిమానులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆనం విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రూరల్ నియోజకవర్గంలో వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు ఎటువంటి సమస్యలు ఉన్న వారికి తోడుగా ఉండి వారి సమస్యలు తీర్చేంతవరకు పోరాడుతానని తెలియజేశారు.

# జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బ్రోచర్ ఆవిష్కరణ : డీఈఓ

**నెల్లూరు (విద్య), మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14,, అండర్-17 పాలురా బాలికల సెలక్షన్స్ ట్రైనీస్ 24-25 ఆటల పోటీల బ్రోచర్ను జిల్లా విద్యాశాఖ అధికారి పీజే రామారావు శనివారం ఆవిష్కరించారు. 27వ తేదీ నెల్లూరు ఎసి సుబ్బారెడ్డి స్టేడియం నందు అథ్లెటిక్స్, స్విమ్మింగ్,హ్యాండ్ బాల్, రెజ్లింగ్, మోడ్రన్ పెంటతిలిన్ నిర్వహించడం జరుగుతుందని, బాక్సింగ్ ఎంపికలను జడ్పీహెచ్ఎస్ స్కూల్ పెనుబల్లి బుచ్చిరెడ్డిపాలెం మండలం నిర్వహించడం జరుగుతుందని. టెన్నిస్ క్రీడను అశోక్ టెన్నిస్ అకాడమీ కావేరి నగర్ నందు నిర్వహిస్తారని, 28వ తేదీ ఎసి సుబ్బారెడ్డి స్టేడియం నందు టేబుల్ టెన్నిస్ బ్యాడ్మింటన్ షటిల్ రోప్ స్కిప్పింగ్ కోకో యోగ ఫెన్సింగ్ పోటీలను రెయిన్బో ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ బుచ్చినందు, నెట్ బాల్ పోటీలను డిఐఎన్ఆర్ జిహెచ్ఎస్ స్కూల్ బుచ్చి నందు నిర్వహిస్తారని. 30వ తేదీ ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం నందును ఆర్చరీ, బాస్కెట్బాల్, క్రికెట్,బాల్ బ్యాట్మెంటన్, బేస్ బాల్ సైక్లింగ్, నెల్లూరు క్లబ్



నందు క్యారమ్స్ నిర్వహిస్తారని. 1వ తేదీ ఫుట్బాల్ కబాడీ, త్రోబాల్,టెన్నికాయిట్, కరాటే, షూటింగ్, జిమ్నాస్టిక్,సాఫ్ట్ బాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని. 3వ తేదీ నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం నందు వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, హాకీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ సెక్రటరీ ఎన్.విజయ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇంటర్నేషనల్ కోస్టల్ క్లీనింగ్ డే..

**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** ఇంటర్నేషనల్ పోస్టల్ క్లీనింగ్ డే సందర్భంగా కొత్త కోడూరు బీచ్ నందు బీచ్ వాష్ కార్యక్రమము జిల్లా మత్స్యకార సంక్షేమ సమితి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో



సచివాలయ ఉద్యోగులు, జిల్లా మత్స్య శాఖ అధికారులు, పోలీస్ సిబ్బంది చన్నపల్లిపాలెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు, సెల్, బాల రక్షా భారత్ సిబ్బంది మొదలగు వారు పాల్గొని దాదాపు రెండు గంటలపాటు బీచ్ నందు చెత్తాచెదార్థం వ్యర్థాలను తొలగించి పది గన్ని బ్యాగుల్లో గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా ట్రాక్టర్‌తో యార్డులకు తరలించారు.. చెన్నపల్లి పాలెం పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రీన్ టీచర్ ఫణి కుమార్,విద్యాధరి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, బీచ్ సంరక్షణ అంశాల పట్ల అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.. ప్రధానోపాధ్యాయులు సాయి ప్రసాద్ గారు మాట్లాడుతూ బీచ్ కి వస్తున్న పర్యాటకులు సంబంధిత చెత్తబుటల్లో వేయకుండా బీచ్ నందు వదిలేయడం వల్ల అవన్నీ సముద్రంలో కలిసిపోయి. పర్యావరణం దెబ్బతింటుందని అలా చేయకుండా వచ్చిన పర్యాటకులు బీచ్‌ని పరిశు భ్రంగా ఉంచాలని కోరారు. పాఠశాల విద్యార్థులకు ఆటో ఫెసిలిటీ ఫెసిలిటీ కంపెనీ, బాల రక్ష భారత్ వారు సమకూర్చారు.

# దర్గా ప్రాంగణంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం

### వర్ల విశ్వనాథ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్

**నెల్లూరు బార్కస్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని బారాషాహిద్ దర్గా స్వర్ణాల చెరువు ప్రాంగణంలో రూరల్ ఎమ్మెల్యే కొటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిల సూచనల మేరకు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని వర్ల విశ్వనాథ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దర్గా కమిటీ సభ్యుల సహకారం తో చేపట్టారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ వర్ల కొండయ్య పాత్రికేయుల సమావేశాలలో మాట్లాడుతూ.. బారాషాహిద్ దర్గా ప్రాంగణం పర్యాటకులకు ఎంతో ఆహ్లాదాన్ని, ప్రశాంతతను కల్పిస్తుందన్నారు. స్వర్ణాల చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క, పరిసర ప్రాంతంలోని చెత్త, పిచ్చి మొక్కలను తొలగించడం జరిగిందాన్నారు. తమ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వచ్ఛ భరత్ లో భాగంగా స్వచ్ఛ నెల్లూరు కోసం తమ ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన ఎమ్మెల్యే కు సహాయ సహకారాలు అందించిన దర్గా కమిటీ సభ్యులకు, తమ సిబ్బందికి ధన్యవాదములు తెలియజేసారు. పై కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రటరీ మలారపు నాగరాజు, కోశాధికారి వర్ల మల్లికార్జున్, దర్గా కమిటీ సభ్యులు, సమీ హుసేని, శంషుద్దీన్, మస్తాన్, షేక్ సుభాన్ వాలి, హరి, బాబు, షాజహాన్, ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.